ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 07, మే 2026 16 పేజీలు



16వ పేజీలో...

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలి

వానాకాలం ఎరువులు, విత్తనాలు సన్నద్ధతపై టాస్క్ ఫోర్స్ సమావేశం

పాల్గొన్న కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు

# ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి.. గ్రీన్ సిగ్నల్

నిర్మాణానికి టిటిడి బోర్డు ఆమోదం

ఖమ్మానికి నూతన శోభ

ఆధ్యాత్మిక కేంద్రం దిశగా అడుగు

20 ఎకరాల్లో తిరుమల తరహా నిర్మాణం

దంసలాపురంలో భూమి కేటాయింపు

రెండు రాష్ట్రాల సమన్వయంతో ముందడుగు

భక్తులకు స్థానికంగానే శ్రీవారి దర్శనం

వసతి, అన్నప్రసాదం, ఆధునిక సదుపాయాలు

సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా ఖమ్మం అభివృద్ధి

'చిన్న తిరుమల'గా అవతరించనున్న ఖమ్మం

పర్యాటక, ఉపాధి అవకాశాలకు ఊతం

రహదారులు, మౌలిక వసతుల మెరుగు

త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం

సీఎం చంద్రబాబు, టిటిడి బోర్డు చైర్మన్‌కు, సీఎం రేవంత్, క్యాబినెట్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల

టిటిడి సహకారంతో వేగంగా ఆలయ నిర్మాణం: మంత్రి తుమ్మల

## ఫలించిన మంత్రి తుమ్మల కృషి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం నగర ఆధ్యాత్మిక చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచే పరిణామం చోటుచేసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సహకారంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఎన్నో ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న కల సాకార దశలోకి అడుగుపెట్టింది. తెలంగాణ ప్రభుత్వం ధ్వంసలాపురం రెవిన్యూ పరిధిలో కేటాయించిన 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు.

2వ పేజీలో...





# ప్రతిపక్ష పార్టీ నాయకులవి శవాల మీద చిల్లర ఏరుకునే రాజకీయాలు

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం

నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త

ప్రతిపక్ష పార్టీ నాయకులుగా చెప్పుకునే కొందరు శవాల మీద చిల్లర ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం గువ్వలగూడెం గ్రామ క్లస్టర్ నందు గువ్వలగూడెం, అనాసాగరం, సదాశివపురం, ముజ్జుగూడెం, నాచేపల్లి, ఆచార్ల గూడెం, అరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి వివిధ



2వ పేజీలో...

సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా ఉద్యోగాలు ఇస్తున్నదని ఆయన చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన చెప్పారు.

# సుడా చైర్మన్‌గా దుర్గాప్రసాద్

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మహమ్మద్ ఖాదర్ అలీ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :

ఖమ్మం స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్( సుడా )చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క అనుచరుడు, సుదీర్ఘకాలం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన పువాళ్ల దుర్గాప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం రాత్రి



దుర్గాప్రసాద్

ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మొహమ్మద్ ఖాదర్



మహమ్మద్ ఖాదర్ అలీ

2వ పేజీలో...

అలీని ప్రభుత్వం నియమించింది. ఇది నియామకం పట్ల జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు వారి

# పంట అవశేషాలను కాల్చవద్దు

పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం మే6, ప్రభాతవార్త

పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు,



2వ పేజీలో...

## ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి గ్రీన్ సిగ్నల్...

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర క్యాబినెట్ ఇప్పటికే భూమి కేటాయింపుకు ఆమోదం తెలపగా, తాజాగా టీటీడీ బోర్డు కూడా అనుమతి ఇవ్వడంతో నిర్మాణానికి అన్ని మార్గాలు సుగమమయ్యాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయం ఈ ప్రతిష్ఠాత్మక యత్నానికి బలంగా నిలిచాయి. తిరుమల తరహా దర్శనం, సదుపాయాలు ఖమ్మంలోనే అందుబాటులోకి రానుండగా, జిల్లా 'చిన్న తిరుమల'గా రూపుదిద్దుకునే దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చేపట్టనున్న శ్రీవారి ఆలయ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భక్తుల కల సాకార కానుంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదల దైవచింతనతో ఈ మహత్తర కార్యానికి కీలక అడుగులు పడ్డాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసుని ఆలయ నిర్మాణం పనులు వేగంగా ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఖమ్మం జిల్లా ఖిల్లాలో శ్రీనివాసుని నామస్మరణతో మారుమోగనుంది. ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా నూతన శోభను తీసుకువచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది.

**ఫలించిన తుమ్మల కృషి....**

ఈ మహత్తర ప్రాజెక్టు సాధనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, తిరుమల దర్శనానికి వెళ్లలేని వారికి స్థానికంగానే టీటీడీ తరహాలోనే టీటీడీ వారి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం ఏర్పాటు చేయాలని ఆయన నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం ద్వారా ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది.

**20 ఎకరాల్లో తిరుమల వాతావరణం...**

ద్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల భూమిలో ఆలయంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఖమ్మంలో తిరుమల తరహా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడనుంది.



**రెండు రాష్ట్రాల సమన్వయం...**

టీటీడీ బోర్డు ఆమోదం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో భూమి కేటాయింపుకు ముందడుగు వేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ మహత్తర కార్యం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

**అభివృద్ధికి నాంది...**

టీటీడీ నిధులతో ఆలయ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుండగా, ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా కీలకంగా మారనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వ్యాపార రంగానికి కూడా ఊతం లభించనుంది. టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో ఆలయం... ఖమ్మం జిల్లాలో భక్తుల దీర్ఘకాలిక ఆశ నెరవేరనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో భూమి కేటాయింపుతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. దీంతో ఖమ్మం, పరిసర ప్రాంతాల భక్తులకు తిరుమల తరహా దర్శన సౌకర్యాలు, ఆధ్యాత్మిక అనుభూతి స్థానికంగానే అందుబాటులోకి రానుంది. సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఆలయంటీటీడీ ప్రణాళికల ప్రకారం ఆలయాన్ని సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. నిత్య కైంకర్యాలు, అర్చనలు తిరుమల విధానంలో నిర్వహించడంతో పాటు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. భక్తులకు ఉచిత అన్న ప్రసాదం, వసతి గృహాలు, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఆధునిక క్యూ లైన్లు, లడ్డు ప్రసాదం పంపిణీ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. శుచిత్వం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రాంత అభివృద్ధికి ఊతం... ఈ ఆలయ నిర్మాణం ద్వారా ఖమ్మం ప్రాంతానికి ఆర్థిక, సామాజికంగా ఊతం లభించనుంది. పర్యాటక రద్దీ పెరగడంతో స్థానిక వ్యాపారాలు చురుకుదనాన్ని సంతరించుకోను న్నాయి. ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు రహదారులు, మౌలిక వసతులు మెరుగుపడే అవకాశముంది. తిరుమల శైలిలో నిర్మాణం.... టీటీడీ నిర్మించే ఆలయాలు సాధారణంగా తిరుమల శైలిని ప్రతిబింబిస్తాయి. ఖమ్మంలో కూడా అదే నమూనాలో ఆలయ నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. దీంతో భక్తులకు తిరుమల వాతావరణాన్ని ఇక్కడే అనుభవించే అవకాశం కలగనుంది. మొత్తంగా, టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం భక్తి, అభివృద్ధి, ఆర్థిక పురోగతికి కొత్త దారులు తీసుకురానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది...**

త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ పనులను వేగవంతం చేస్తాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టీటీడీ బోర్డు ఆమోదంతో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి మార్గం సుగమమవడంతో, ఖమ్మం నగరం త్వరలోనే ఆధ్యాత్మిక కేంద్రమైన "చిన్న తిరుమల"గా రూపుదిద్దుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ప్రతిపక్ష పార్టీ నాయకులవి శవాల మీద చిల్లర ఏరుకునే రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి..

పది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోతే ఇందిరమ్మ ప్రభుత్వంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని ఆయన చెప్పారు. వరి, మొక్కజొన్న అంటే ఏంటో తెలియని వాళ్లు కల్లాల దగ్గరకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సంవత్సరం ధాన్యం,మొక్కజొన్న అధికంగా పండిందని ఆయన చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వంకొనుగోలు చేస్తుందని చెప్పారు. ధనిక తెలంగాణా రాష్ట్రంలో రైతులకు మీరేంచేసారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తుందని చెప్పారు మీరు కూసే కారు కూతలు మీ మెడకే ఉచ్చులు అవుతాయని ఆయన అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వంను ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు వారి పదవులు పోయాయని విషాన్ని నింపుకొని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. పదేళ్ల పాలనలో కేవలం 60 వేల ఇళ్ళు మాత్రమే పూర్తి చేశారని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి తిరుగుతామని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు అయి ఉండి ఏ ఒక్కరోజు అసెంబ్లీ కి వచ్చి సూచనలు లేవని ఆయన విమర్శించారు. పేదల సొమ్ము దోచుకుని విదేశీ ఖాతాలో నిలుపుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డీసీపీబి. రామానుజం, నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వివిధ గ్రామాల సర్పంచులు రావెళ్ల జ్యోతి, బోయిన వేణు, శీలం వెంకటలక్ష్మి, రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు నెల్లూరు భద్రయ్య, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, నంబూరి రామారావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, పసుపులేటి ఉపేందర్, పసుపులేటి శ్రీలత, జర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్‌గా దుర్గాప్రసాద్,. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మహమ్మద్ ఖాదర్ అలీ

మొదటి పేజీ తరువాయి..

అభిమానులు వర్షం వ్యక్తం చేశారు. అయితే పూర్తిస్థాయిలో సుడా డైరెక్టర్లను నియమించిన విషయం వెల్లడి కాలేదు. గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లుగా ఎవరిని నియమించారో స్పష్టమైన ఆదేశాలు లేవు. కాగా వీరిద్దరి నియామకంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చ జరుగుతుంది. సుడా చైర్మన్ గా నియమితుడైన దుర్గాప్రసాద్ భట్టి విక్రమార్క కు ప్రధాన అనుచరుడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో సుమారు 10 సంవత్సరాలు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేశారు. సుడా చైర్మన్ పదవి కోసం జిల్లాలోని అనేకమంది నాయకులు ప్రయత్నాలు చేసిన విషయం విధితమే ముఖ్యంగా ఖమ్మం నియోజకవర్గానికి చెందిన నాయకులు సుడా చైర్మన్ కొరకు తీవ్ర ప్రయత్నం చేశారు ఎట్టికెలకు ఇతర పార్టీల నుండి చేరిన వారిని కాకుండా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు పదవులు రావడం పట్ల ఆ పార్టీ కార్యకర్తలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం నియోజకవర్గం లో గత ఎన్నికల సందర్భంలో నామినేటెడ్ పదవుల ఆశ చూపి ఎవరినైతే కాంగ్రెస్లో చేర్చుకున్నారో వారికి నిరాశ ఎదురయింది. సుడా చైర్మన్ మల్లు బట్టి విక్రమార్క అనుచరుడు కాగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడుగా ఉన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించబడ్డ మొహమ్మద్ ఖాదర్ అలీ మొదటి నుండి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడుగానే ఉంటూ వచ్చారు తెలుగుదేశం పార్టీలో తుమ్మల నాగేశ్వరరావు ఉన్న సమయంలో ఖాదర్ వలీ ఆయనతోనే ప్రయాణం చేశాడు ఆ తర్వాత బిఆర్ఎస్ లో తుమ్మల చేరగానే ఆయన కూడా టిఆర్ఎస్ లో చేరిపోయాడు అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలలో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన సందర్భంలో ఖాదర్ అలీ తుమ్మల తోనే కాంగ్రెస్ గూటికి చేరాడు. ఏది ఏమైనా తమను నమ్ముకున్న ప్రధాన అనుచరులకు నామినేటెడ్ పోస్టులను ఇప్పించడంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సఫలీకృతం అయ్యారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు

మొదటి పేజీ తరువాయి..

విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనం తరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చు తున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినప్పుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రో జన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే,



పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రి య కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపో తుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసా యన ఎరువులపై ఆధార పడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశే షాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియో గించడం, మల్చింగ్ పద్ధ తులు అనుస రించడం వంటి ప్రత్యామ్నా యాలను అవలం బించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## రైతులకు మేలు చేసేలా పంట రుణాలు..

### గ్రామీణ బ్యాంకు మేనేజర్ విద్యాసాగర్

కొణిజర్ల మే 06 ప్రభాత వార్త :

రైతులకు మేలు చేసేలా గ్రామీణ బ్యాంకు ద్వారా పంట రుణాలు అందిస్తున్నట్లు కొణిజర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎన్ విద్యాసాగర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట నిర్వహిస్తున్న



“రైతు వారోత్సవం“ లో భాగంగా మండలంలోని బసవాపురం రైతు వేదిక లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్ సాగుకు సిద్ధమయ్యే రైతులకు అవసరమైన పంట రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులంతా గతంలో పొందిన రుణాలను రెన్యువల్ చేయించుకోవాలని, తద్వారా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు పొందే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకు నియమ నిబంధనల మేరకు వ్యవసాయ సాగు చేసే రైతులకు ప్రాధాన్యత ఇ స్తూ ఎక్కువ మొత్తంలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కె భార్గవ సాయికృష్ణ, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పినపాకలో సామూహిక అక్షరాభ్యాసాలు

తల్లాడ, మే 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామపంచాయితీ కార్యాలయం నందు అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నర్వనేని స్వరూపారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికా



హారం అందించడంలో అంగన్‌వాడీ సెంటర్ల పాత్ర కీలకం అని అన్నారు. వేసవిలో సైతం ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఒ, సూపర్‌వైజర్ కృష్ణవేణి, ఏరువ గోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లాడ ఆర్టిసి బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ

తల్లాడ, మే 06, ప్రభాతవార్త

తల్లాడ ఆర్టిసి బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు ప్రారంభించారు. తల్లిదండ్రులు దూపాటి వెంకటరాజు, తులశమ్మ జ్ఞాపకార్థం వేసవిని పురస్కరించుకుని మజ్జిగ పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈత సరదా.. బాలుడి ప్రాణం తీసింది..

కొణిజర్ల మే 06(ప్రభాత వార్త :

సరదా కోసం ఈతకు వెళ్లి ఓ బాలుడి ప్రాణం బలితీసుకున్న అంతులేని విషాద ఘటన కొణిజర్ల మండలంలో బుధవారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..వైరా మండలం, గొల్లపూడి గ్రామానికి చెందిన బాల్టి వెంకటేశ్వర్లు..కుమారుడు బాల్టి అరవింద్ (వయసు 13) తన నాయనమ్మ కౌసల్య తో కలిసి కొణిజర్ల



మండల పరిధిలో గల చిన్నగోపతి గ్రామంలో వివాహ వేడుకలకు హాజరైనారు. అనంతరం గ్రామానికి చెందిన కొందరు స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు సరదాగా గ్రామ శివారులో గల బావిలో అందరితో కలిసి అరవింద్ ఈత రాకపోయినా కూడా బావిలో దిగగా అది లోతుగా ఉండడంతో మునిగి ఊపిరాడకపోవడంతో గమనించిన తోటి స్నేహితులు ఒక్కసారిగా భయంతో కేకలు వేస్తూ చుట్టుప్రక్కల వారిని పిలిచేలోపే..మృత్యువు కబళించుకు పోయింది. అనంతరం స్థానికులు బయటకు తీసి కుటుంబ సభ్యులకు , పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు బంధువులు విగతజీవిగా చనిపోయి ఉన్న తన కొడుకు మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించిన తీరుతో పెళ్లి సంబరాలతో కలకలలాడుతున్న ఆ గ్రామమే శోక సంద్రంలో మునిగి అంతులేని విషదాన్ని నింపింది .మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సూరజ్ కేసు నమోదు చేసి. మృత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఘటనపై దర్యాప్తు చేస్తామని.. వేసవి సెలవుల దృష్ట్యా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు పెద్దల పర్యవేక్షణ లేకుండా బయటికి వెళ్లకుండా చూడాలని, అవగాహన లేకుండా చెరువులు బావుల్లో ఈతకు వెళ్ళనివ్వవద్దని తెలిపి, కనీస అవగాహనతోనే ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు.

## 71.795 కేజీల గంజాయి పట్టివేత...

కొత్తగూడెం క్రైమ్, మే 6 (ప్రభాతవార్త:

కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్ ఆదేశానుసరాల ప్రకారం యస్ ఐ. రాకేష్ మంగళవారం సాయంత్రం రోజున పాత కొత్తగూడెం సెంటర్ లో వాహన తనిఖీ చేస్తున్న నేపథ్యంలో ఎర్టిగా 30 2274 వాహనం లో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా ఉన్నారు. దింతో వాహనం తనిఖీ




చేయగా 71.795 కేజీల గంజాయిని పట్టుకున్నారు. దాని విలువ 35,98,750 ఉంటుందని, గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్ తీస్కోని వెళ్తున్నట్లు తెలిసి నలుగురిని అదుపులోకి తీస్కొని రిమాండ్ చేయటం జరిగిందని సిఐ తెలిపారు. పట్టుబడిన వారిలో మొహమ్మద్ అజాజ్ అహ్మద్, కొలి అరుణ్, రంగాల రాజారామ్, గోగుల సతీష్ లు ఉన్నారని చెప్పారు. ఎవరైనా గంజాయి విక్రయించిన, కొనుగోలు చేసిన, సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## ఇల్లందు సమీపంలో ఘోర ప్రమాదం:

### అదుపుతప్పి ఆటో బోల్తా

**ముగ్గురికి తీవ్ర గాయాలు.. క్షతగాత్రుల పరిస్థితి విషమం**

ఇల్లందు, మే 6, (ప్రభాతవార్త:

శెట్టిపల్లిఇల్లందు మార్గంలో బుధవారం ఉదయం పెను ప్రమాదం సంభవించింది. అతివేగంగా దూసుకొచ్చిన ఆటో ఒక ప్రమాదకరమైన మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడటంతో ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.అతివేగమే ప్రమాదానికి కారణం?స్థానికుల కథనం ప్రకారం..



శెట్టిపల్లి గ్రామం నుండి ప్రయాణికులతో బయలుదేరిన ఆటో ఇల్లందు వైపు వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మార్గమధ్యంలో ఉన్న ఒక మలుపు వద్ద డ్రైవర్ ఆటోను నియంత్రించలేకపోవడంతో, వాహనం ఒక్కసారిగా పల్టీలు కొట్టి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో ఆటో చాలా వేగంగా ఉండటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న లలిత, లక్ష్మీ ్మకాంత్, నాగేంద్రలకు తీవ్ర రక్తగా యాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం బాధితులను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించే యోచనలో ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ కార్యాలయంలో ఫైళ్ళు చోరీ

### కేసు నమోదు చేసిన పోలీస్‌లు

దమ్మపేట, మే 6 (ప్రభాతవార్త:

గుర్తు తెలియని వ్యక్తులు దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రాత్రి చోరీకి పాల్పడి కీలక పత్రాలను అపహరించుకుపోయారు. మంగళవారం రాత్రి కార్యాలయ తాళాలు పగలగొట్టిన దుండగులు లోపలికి ప్రవేశించి ముఖ్యమైన ఫైళ్ళు, 2024!!25 ఏడాదికి చెందిన నగదు పుస్తకం, పాత ఇంటి పన్ను పుస్తకాలు, సిబ్బంది హాజరు పాత రిజిస్ట్రర్, పాత ఎంబి!!1 ను ఎత్తుకెళ్ళారు. బుధవారం ఉదయం కార్యాలయానికి వచ్చి గమనించిన పంచాయతీ కార్యదర్శి అనంత్ కుమార్ చోరీని గుర్తించి పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎసఐ సాయి కిషోర్ రెడ్డి కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ముచ్చర్లలో ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్ లూసీ

కామేపల్లి, మే 6 (ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పను లను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా చేసిన పని, కూలీల హాజరు,వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో కూ లీలకు కల్పించిన సదుపాయాలను ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల ను అడిగి తెలుసుకున్నారు.పలు సూచనలు చేశారు.అనంత రం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, కూలీలు,మేట మేస్త్రీలు పాల్గొన్నారు.



# "జై శ్రీరామ్"పై కొండా సురేఖ వ్యాఖ్యలు హిందూ సమాజానికే అవమానం

- దేవాదాయ శాఖ మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** "జై శ్రీరామ్ అంటే పైసలు రాలతాయా?" అంటూ తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కోట్లాది మంది హిందువుల విశ్వాసాలను తీవ్రంగా కించపరిచేలా ఉన్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం భద్రాచలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జై శ్రీరామ్ అనేది కేవలం ఒక నినాదం కాదని, అది భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం మరియు దేశభక్తికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. స్వయంగా దేవాదాయ శాఖ మంత్రి పదవిలో ఉంటూ, శ్రీరాముని నామాన్ని అవమానించేలా మాట్లాడడం కొండా సురేఖ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, గిరిజన సంక్షేమ పథకాలు, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం అమలు చేస్తోందని గుర్తుచేశారు. వీటిని గుర్తించకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ విశ్వాసాలపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ అసలు మనస్తత్వాన్ని బయటపెడుతోందని ధ్వజమెత్తారు.రాజకీయ లాభాల కోసం పదే పదే పార్టీలు మారే నేతలు ప్రజల ఆధ్యాత్మిక భావోద్వేగాలతో ఆటలాడటం మానుకోవాలని,హిందూ దేవతలు, నినాదాలపై వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలపై వెంటనే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, ఆమెను వెంటనే దేవాదాయ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుంజా ధర్మారావు, చుక్కపల్లి బాలాజీ, జజ్జూరు మోహన్ కృష్ణ,కుంజా సంతోష్,నిడదవోలు నాగబాబు,ములిశెట్టి రాంమోహన్ రావు, బోడ సత్యనారాయణ,ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, షేర్ శ్రీను,పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**- ఎమ్మెల్యే పాయం పుట్టినరోజు వేడుకలలో భాగంగా**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు పాయం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచిపెట్టారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 30 మంది రక్తదానం చేశారు. పాయింకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై మేడా ప్రసాద్, వైద్యాధికారులు రవి, ముక్కంటేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమ్మద్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, స్థానిక సర్పంచ్ మంద నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, సర్పంచులు బానోత్ పద్మ బుర్ర సుభద్ర, శర్పనాగమణి ,వర్షా మంగమ్మ,, బొల్లి నిరోషా, తాటి లక్ష్మి ్మ, సీనియర్ నాయకులు బెల్లంకొండ రామారావు,భజన ప్రసాద్,నాయకులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు,పినపాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుణుకు రాము, ఇంగువ రమేష్, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు నిమ్మల హరీష్ యాదవ్, చిప్పరాజు, దాసరి సాంబ, ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింప్లిసాయి, కుమార్, చిర్రా నాని, కుమార్, వెంకటేష్ ,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాన్యతలేని విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

- రైతు సంక్షేమ అవగాహన సదస్సులోఏఎంసీ ఛైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు




**చర్ల మే 6 ( ప్రభాతవార్త ) :** వ్యవసాయ రైతులకు విత్తన కంపెనీల డీలర్లు నాన్యమైన విత్తనాలు విక్రయించాలని నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఏఎంసీ ఛైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 భాగంగా రైతు వేదికలో బుధవారం రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మట్లాడారు. నియోజకవర్గంలో నాణ్యత లేని విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు రైతులను మోసం చేయవద్దని రైతులు కూడా కాలానికి అనుకూలంగా పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు.పిఎసిఎస్ ఛైర్మన్ పరుచూరి రవికుమార్ మాట్లాడుతూ సహకార సంఘం తరుపున రైతులకు అవసరమైన పంట రుణాలు ఎరువులు సకాలంలో అందిస్తామని అన్నారు. ఇరిగేషన్ డిఈ తిరుపతిరావు మాట్లాడుతూ, చెరువుల్లోని మట్టి వ్యవసాయానికి ఎంతో అనుకూలమని తెలిపారు. చెరువుల పూడిక తీసే సమయంలో రైతులు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు ఇచ్చి మట్టి తరలింపునకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి ఛైర్మన్ ఇందల బుచ్చిబాబు తహసీల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో ఈదయ్య మేజర్ పంచాయతీ సర్పంచి పూజారి సామ్రాజ్యం ఏడీఈ సుధాకర్ రైతు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు రామకృష్ణ సీఈవో ప్రభు ఏవో లావణ్య గన్నవరం సర్పంచ్ సోయం నాగలక్షి ్మ దేవా నగరం సర్పంచ్ పూనెం లక్షి ్మ ఏఈఓ అఫ్రిది రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సహకార సంఘం ద్వారా రైతులకు ప్రయోజనాలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

రైతులు సహకార సంఘం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అనేక ప్రయోజనాలను అందుపుచ్చుకోవాలని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సహకార శాఖ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సాపురం రైతు వేదిక నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దుమ్ముగూడెం సంఘ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన బుధవారం ఒక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిస్థానిక శాసన సభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు అందుతున్న పంట ఋణాలు ఎరువులు విత్తనాలు విక్రయం గేదెల రుణాలు వంటి అంశాలపై పూర్తిగా రైతులకు అవగాహన కల్పించారు కేవలం సహకార సంఘాల ద్వారా మాత్రమే రైతుల లబ్ధి పొందాలని సహకార సంఘం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ గ సి ఈ ఓ హిమబిందు సర్పంచ్ కుంజా కనక రత్నం పాలక వర్గ సభ్యులు బొల్లి వెంకట్రావు ఉబ్బ భద్రయ్య కాలవ పూర్ణయ్య కొమరం భద్రమ్మ, చాట్ల సరోజని దేవి పాయం చలపతి పలువురు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.




# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:**



ఎటపాక మండలం పాలిటెక్నిక్ సమీపంలో నివాసం ఉంటున్న ఇందారపు వెంకటేశ్వర్లు గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన భద్రాచలం శాలివాహన ప్రజాపతి కుమ్మర సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. బుధవారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల కోసం రూ.6,500 నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్జిగిరి రాజా కిరణ్, ఇందారపు లక్ష ్మణ్, గంగాధర సతీష్, దరిపల్లి సత్యనారాయణ, ఆషాడపు నవీన్, సిలివేరు కోటేశ్వరరావు (కోటి), విజ్జిగిరి రవితేజ తదితరులు పాల్గొన్నారు. వైద్య సహాయం అందించిన సంఘ సభ్యులకు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఐటీడీఏ ఏపీఓ డేవిడ్ రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త:**



నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు ఉన్న ఊరికే పరిమితం కాకుండా, బాహ్య ప్రపంచాన్ని చూస్తూ జీవితంలో స్థిరపడాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శిక్షకులు వారికి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.బుధవారం ఐటీడీఏ ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు నిర్వహిస్తున్న పలు కోర్సు లు, సర్ సెంటర్ కార్యకలాపాలపై ఆయన శిక్షకులు, విద్యార్థులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఓ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజన గ్రామాల్లోని యువత పైచదువులు చదివిన తర్వాత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచి చూస్తూ సమయాన్ని వృథా చేసుకోవద్దని హితవు పలికారు. వైటీసీలో అందిస్తున్న ఉచిత శిక్షణలను శ్రద్ధగా నేర్చుకుని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. మూడు నెలల శిక్షణ-ఉపాధి గ్యారంటీఈసారి ప్రతిష్టాత్మక, గుర్తింపు పొందిన సంస్థల ద్వారా యువతకు ఉపాధి ఆధారిత కోర్సు ల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఏపీఓ వెల్లడించారు. ఇందులో భాగంగా ఐటీ హెల్ప్ డెస్క్,జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్,డేటా ఎంట్రీ ఆపరేటర్,అటెండెంట్ కోర్స్,ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్, టైలరింగ్ మిషన్ ఆపరేటర్వంటి కోర్సు ల్లో మూడు నెలల పాటు నాణ్యమైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షకులు అభ్యర్థులకు పూర్తిస్థాయిలో నైపుణ్యాలు పెంపొందించేలా బోధించాలని, శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న యువతీ యువకులకు వంద శాతం తప్పనిసరిగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమీక్షా కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, వైటీసీ సెంటర్ ఇన్చార్జి శ్రీను, భవిత సేల్స్ సిబ్బంది సమ్మయ్య, మణిదీప్, దీనాకుమారి, అనురాధ, అభిరామ్ మరియు గిరిజన యువతీ యువకులు పాల్గొన్నారు.


# ఎవరి స్వలాభం వారిదే..

**- పంచాయతీ బోర్లను కరెంటును వాడుకుంటున్న కాంట్రాక్టర్లు**

**- కాంట్రాక్టర్ల అంతర్గత విభేదాలతో లొగుట్టు బహిర్గతం**

**- చోద్యం చూస్తున్న అధికారులు..?**





**చర్ల,మే 6, ( ప్రభాతవార్త ):**

చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అంతర్గత కుమ్ములాట మొదట నుండి నడుస్తుంది.ఈ వర్గపోరులో మేజర్ పంచాయతీ ఎన్నికల సమయంలో రెండు వర్గాలు విడిపోయి సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రపోటీ పడ్డారు.తాజా మాజీ ఎంఎల్ ఏ ల వర్గాలుగా విడిపోయి పోటీపడిన నాయకులు నాటి నుండి నేటి వరకు అంటిముంటనట్లు వ్యవహరిస్తు తమ ఆదిపత్యాన్ని చెలాయించుకోవాటానికి ఎవరికి వారే వ్యవహరాలు సాగిస్తున్నారు.ఈ క్రమం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ బడా నేత చోట నేతల మద్య వచ్చిన పొరపొచ్చాలు తారాస్ధాయికి చేరి ఇరువురు చేస్తున్న కాంట్రాక్టర్ వృత్తిలో వారు చేస్తున్న లొసుగులను బహిర్గతం చేస్తూ సోషల్ మీడియా వేదిక ఒకరిపై ఒకరు విమర్శనాశ్రాలు సందిస్తున్నారు.ప్రజా అవసరాలకు ఉపయోగించే పంచాయతీ కరెంట్ ను బోర్లను సొంత వృత్తికి ( కాంట్రాక్ట్ ) ఉపమోగించుకుంటూ పంచాయితీ సొమ్ము భారంగా మారి నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అన్న చందంగా విమర్శలు చేసుకుంటూ ఒకరిపై ఇంకొకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఆధికారులకు తలనొప్పిగా మారారు అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మేజర్ పంచాయితీ పరిధిలో బస్టాండ్ నుండి జునియర్ కాళాశాల ప్రధాన రహదారి నిర్మాణానికి సుమారు.కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన రహదారి డ్రైనేజి నిర్మాణ పనులు సాగుతున్నాయి.అట్టి పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్ట్ పనుల అవసరాల నిమిత్తం ఎంపిడివో ఆఫీస్ కి ఎదురుగా ఉన్న పంచాయతీకి చెందిన బోరును వినియోగించి నీటిని వాడుకుంటున్నారు.ప్రస్తుతం ఇరువైపుల డ్రైనేజి నిర్మాణ పనులు సాగుతున్నాయి.డ్రైనేజి నిర్మాణ పనులు నడుస్తున్న క్రమంలో ప్రధాన రహదారిని తవ్వి పైపులైన్ వేసి పంచాయతీ నీటిని వాడుకోవడం ఎంతవరకు సబబు అని కట్టి కరెంట్ బిల్లు ఎవరు కడతారని పిఏసిఎస్ చైర్మన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.ఈ క్రమంలో పంచాయతీ సెక్రటరీ అక్రమంగా వాడుతున్న పంచాయతీ బోరును వాడవద్దని సదరు కాంట్రాక్టర్ చెప్పి బోరులో ఉన్న మోటార్ ను తొలగించనట్లు సమాచారం.నాపై ఆరోపనలు చేసిన వ్యక్తి పంచాయతీ కాంప్లెక్స్ లో చేపట్టిన వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు సైతం పంచాయతీ కరెంట్ ను బోర్ ను నిర్మాణ పనులు చేపట్టిన కార్మికులు ఉండటానికి కాంప్లెక్స్ ఎలా వాడుకుంటారని కాంగ్రెస్ పార్టీకి వార్డు మెంబర్ గుండేపూడి బాస్కర్ రావు ఎంపిడివో ఫిర్యాదు చేసి ఫిర్యాదు ప్రతిని మిడియా విడుదల చేయడంతో ఇరువురి కాంట్రాక్టర్ల వివాదం మరింత ముదిరింది.ఇరువురి కాంట్రాక్టర్ల మద్య ఏర్పడిన వివాదం అధికారులకు తలనొప్పిగా మారింది.ఏది ఏమైనప్పటికీ ఇరువురు చేపట్టిన కాంట్రాక్టర్ వర్క్ ప్రజా అసరాలను తీర్చేవి అయినప్పటికీ పంచాయతీ చెందిన సొత్తును వినియోగించి పనులు చేపట్టరాదు.ఈ వ్యవహరంలో అధికార పార్టీకి చెందిన వారు కావడంతో ఎంపిడివో పంచాయితీ సెక్రటరీ లు చూసిచూడనట్లు వ్యవహరించినా కాంట్రాక్టర్ల మద్య నెలకొన్న ఆదిపత్య పొరుతో వివాదానికి దారితీసింది.ఈ వ్యవహరం పంచాయతీ సెక్రటరీ సురేష్ ప్రభాతవార్త వివరణ కోరగా ఇరువురు కాంట్రాక్టర్లు పంచాయితి చెందిన బోర్లను వినియోగించిన మాట వాస్తవం అని కరెంట్ ను సైతం వినియోగించారని అన్నారు.ఇక నుండి ఇరువురి కాంట్రాక్టర్లు బోర్లను వినియోగించ కుండా చూస్తామని ఇప్పటి వరకు వినియోగించిన కరెంట్ విషయంపై ఉన్నతాధికారులకు తెలియజేసి సంభదిత బిల్లును కాంట్రాక్టర్ నుంచి వసూలు చేస్తామని అన్నారు. ఇరువురి మద్య వచ్చిన విబేధాలను పక్కన బెట్టి పనులు త్వరిత గతిన పూర్తిచేసి ప్రజా అవసరాలు తీర్చాలని మండల ప్రజానికం కోరుతున్నారు.

# ఖాతాదారులు రీ కేవైసీ చేయించుకోవాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దుమ్ముగూడెం శాఖ పరిధిలోని ఖాతాదారులు బ్యాంకు నిబంధనల ప్రకారం గత 10 సంవత్సరాలుగా రీకేవైసీ చేయించని ఖాతాదారులు వెంటనే రికేవైసీ చేయించుకోవాలని బ్యాంక్ మేనేజర్ బండి అవినాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు నవీకరణ చేయించుకోని ఖాతాలను నిలుపుదల చేసే అవకాశం ఉన్నదని ఖాతా నిలుపుదలైన పక్షంలో నగదు జమ, ఉపసంహరణ, ఆన్‌లైన్ లావాదేవీలు తదితర బ్యాంకింగ్ సేవలు నిలిచిపోవచ్చని ఖాతాదారులకు ఆయన తెలిపారు ఖాతాదారులు తమ ఖాతాలను సక్రియంగా కొనసాగించేందుకు వెంటనే రీకేవైసీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని సూచించారు రీకేవైసీ నవీకరణ కోసం ఖాతాదారులు బ్యాంకు పాస్‌బుక్ ఆధార్ కార్డు ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో సమీప తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ లేదా సమీప బ్యాంక్ మిత్రను సంప్రదించాలని తెలిపారు పాన్ కార్డు ఉన్న ఖాతాదారులు అదనంగా సమర్పించవచ్చని ఖాతాదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ బ్యాంకు ఖాతాలను నిరంతర వాడుకలో ఉండేలా చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం శాఖ మేనేజర్ కోరారు.

# మంత్రి పదవి నుండి కొండ సురేఖను తప్పించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** శ్రీరామ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖను ఆ పదవి నుంచి తప్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య లక్ష్మీనగరం గ్రామానికి చెందిన పిలక నాగేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉండి జైశ్రీరామ్ అంటే పైనుండి పైసలు పడుతున్నాయా అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు శ్రీరామ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని వెంటనే అట్టి మాటలను మంత్రి ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో భాగంగా కొండ సురేఖను మంత్రి పదవి నుండి తప్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సొసైటీ అవగాహన సదస్సులో రైతన్నలు ఆగ్రహం

**- మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై అసహనం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 6:**

మండల పరిధిలోని పడమట నరసాపురం రైతు వేదికలో బుధవారం జూలూరుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( సొసైటీ ) ఆధ్వర్యంలో రైతు సంక్షేమ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్సనల్ ఇన్చార్జి శ్రీనివాసరావు, సీఈఓ నరసింహారావు, ఎఫ్వో అరుంధతి హాజరయ్యారు. సహకార సంఘం సభ్యులకు అందించే సేవలు, పంట రుణాలు, ఎరువులు మరియు పురుగు మందుల వ్యాపారం, ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, దీర్ఘకాలిక రుణాలు వంటి అంశాలపై రైతులకు రైతు సంక్షేమ అవగాహన సదస్సులో సొసైటీ ఉద్యోగులు వివరించాల్సి ఉంది. కానీ ఈ కార్యక్రమం ప్రారంభం మొదట్లోనే రైతుల నుంచి ఆగ్రహాన్ని చూడాల్సి వచ్చింది. సొసైటీ ఆధ్వర్యంలో జరిగే ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడ్డారు. సొసైటీ ఉద్యోగులు, సిబ్బంది



రైతుల పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రం దగ్గరకు వెళితే ఎంత మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. డీజిల్ కొరత కారణంగా రవాణాలో అంతరాయం జరుగుతుందనే పలు కారణాలను చూపుతూ రోజుల తరబడి పంట కొనుగోళ్లలో కేంద్రాల వద్ద జాప్యం చేస్తున్నారని, దీని కారణంగా పంట నష్టపోవడంతో పాటు కష్టాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలు క్షమించరు

**- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 6 :**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలు క్షమించరని, సమయం వచ్చినప్పుడు రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ధి చెప్తారని బిజెపి కిషోర్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ అన్నారు. బుధవారం జూలూరుపాడులో జరిగిన బిజెపి మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశం గర్వించదగిన ప్రజారంజక పాలన ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో సాగుతోందని అన్నారు. ఐదు రాష్ట్రాలకు జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మూడు రాష్ట్రాల్లో విజయం సాధించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. బిజెపి పార్టీ దేశంలో 17 రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా, ఎన్డీఏ మిత్ర పక్షాలతో నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో కేవలం నాలుగు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉందని, మమతా బెనర్జీ పార్లమెంట్లో మహిళా బిల్లును వ్యతిరేకించిన కారణంగానే ఆ పార్టీకి మహిళలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన డీఎంకే పార్టీ స్టాలిన్ కు, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్ల విషయంలో నిరక్ష ్యంగా వ్యవరించడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష ్యంగా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగనున్న బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతారని, ఈ సభకు బిజెపి కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు నున్న రమేష్, భూక్య రమేష్, సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, వెంకటేశ్వరరావు, భూక్య రవి, భూక్య చరణ్, సిరిపురపు గోపాలరావు పుల్లారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి సంబరాలు**

**- భారీ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు నాయకులు**

**పినపాక,ప్రభాతవార్త,మే 06:**



నీయోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల పరిధిలోని దుగ్నేపల్లి నుంచి చీకట్లో జానంపేట మల్లారం ఇ బయ్యారం వరకు మండల వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు



ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ భయానం ఎక్స్ రోడ్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.వేడుకల్లో సర్పంచులు, ఉపసర్పంచులు ప్రత్యేక నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు.డప్పుల మోత,పాటల నడుమ నాయకులు ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనాథం, సీనియర్ నాయకుడు కంది సుబ్బారెడ్డి ప్రత్యేకంగా నృత్యాలు చేసి కార్యకర్తలను అలరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వీఓఏల సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు

**పాల్వంచ టౌన్, మే 6,ప్రభాతవార్త:**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు తెలంగాణ జేఏసీ వీఓఏల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీఓఏల సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఈ నెల 18052026 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు.వీఓఏల పలు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.వీఓఏల ప్రధాన డిమాండ్లు:వీఓఏలకు కనీస వేతనం రూ.20,000 ఇవ్వాలివీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలిఅర్హులైన వీఓఏలకు సీసీ లుగా పదోన్నతి కల్పించాలివీఓఏలకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం రూ.20 లక్షల వరకు కల్పించాలిట్యాబ్ సౌకర్యం అందించాలిజీఓ 58ను



సవరించాలిఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు ఇర్ప పవన్, ప్రధాన కార్యదర్శి జున్ను సత్యనారాయణ, కోశాధికారి కె. నిర్మలతో పాటు కమిటీ సభ్యులు గద్దల వెంకటేశ్వర్లు, నునవత్ రమేష్, అనురాధ, నరేష్, అమీనా, బుచ్చమ్మ, ప్రసాద్, శివ పార్వతి, నాగమణి, సుశీల పాల్గొన్నారు.

## ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజుకు వీడ్కోలు సన్మానం

**రుద్రంపూర్, మే 6 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియా ఇంజనీర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, కార్మికులతో సత్సంబంధాలు నెలకొల్పి, సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించిన సూర్యనారాయణ రాజు బదిలీపై ఎస్టీపీపీకు వెళ్తున్న సందర్భంగా ఆర్‌సీహెచ్‌పీ కార్మికులు బుధవారం ఉదయం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ... సూర్యనారాయణ రాజు కొత్తగూడెం ఏరియా లో తమ పదవీకాలంలో కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, బొగ్గు ఉత్పత్తి ఉత్పాదక,మరియు పనితీరు మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు.కార్మికుల పట్ల ఆయన చూపిన సహానుభూతి, పరిపాలనా నైపుణ్యం, సమయోచిత నిర్ణయాలు ఆయనను ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టాయని కొనియాడారు. అలాగే, యాజమాన్యం, కార్మికుల మధ్య సమన్వయం కల్పించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని, అందువల్ల కార్మికుల విశ్వాసాన్ని సంపాదించగలిగారని పేర్కొన్నారు. భవిష్యత్తులో



కూడా ఆయన ఇలాగే ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తూ మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్సి హెచ్పి హెచ్ఓడి అజ్మీరా శ్రీనివాస్, డివై ఎస్ఈ లింగ, జూనియర్ ఇంజనీర్ రవి, ఎఐటియుసి సహాయ కార్యదర్శి గట్టయ్య, సురేందర్,మురళి, ఐ ఎన్ టీ యు సి నాయకులు కుమార్,అనిల్, ఆర్ సి హెచ్ పి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చుక్క నీటితో చెలిమి.. పక్షుల ప్రాణాలు కాపాడిన చిన్నారులు

**రుద్రంపూర్, మే 6 ప్రభాతవార్త:**



ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవులపై తమ మమకారాన్ని చాటుకున్నారు చిన్నారులు. జీవకోటికి జీవనాధారం అయిన నీటి అవసరాన్ని గుర్తించి పక్షుల దాహార్తి తీర్చేందుకు వినూత్న ప్రయత్నం చేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో జీకే ఓసి వెళ్లే వ్యాలీ రోడ్డుపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రతిరోజూ సాయంత్రం వాకింగ్‌కు వెళ్లే పెద్దలతో పాటు వెళ్లిన చిన్నారులు, రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ నుండి జీకే ఓసికి వెళ్లే పైప్‌లైన్‌లో లీకేజీ ఉండి చుక్కచుక్కగా నీరు వృథా అవుతున్న దృశ్యాన్ని గమనించారు. ఈ నేపథ్యంలో, గనుల్లో ఉపయోగించి వదిలేసిన టోపీని సేకరించి, ఆ లీకేజీ ఉన్న ప్రదేశంలో అమర్చారు. దాంతో ఆ టోపీలో నీరు



నిల్వ ఉండేలా ఏర్పాటుచేశారు. అడవిలో సంచరించే పక్షులకు ఇది ఉపశమనం కలిగిస్తుందని చిన్నారులు తెలిపారు. చిన్నారుల ఈ చొరవ పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి పరిరక్షణలో చిన్నారుల పాత్ర ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి స్పష్టంచేసింది.

## చంద్రుగొండ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**చంద్రుగొండ ప్రభాతవార్త:** మండలంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్ విభాగాన్ని, ఔట్‌పేషెంట్ విభాగాన్ని సందర్శించి, చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యుల అందుబాటు, మందుల సరఫరా వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.అనంతరం ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, సిబ్బంది హాజరు, విధుల్లో ఉన్న డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది సంఖ్యపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులపై కూడా అధికారులను ప్రశ్నించారు.మందుల నిల్వ గదిని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న ఔషధాల వివరాలు, స్టాక్ స్థితి, అవసరమైన మందుల సరఫరా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అవసరమైన అత్యవసర మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ సేవలపై కలెక్టర్ సమగ్రంగా ఆరా తీశారు. పరీక్షల నిర్వహణకు





అవసరమైన పరికరాలు, ల్యాబ్ సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రసూతి విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, గర్భిణీలకు అందిస్తున్న సేవలు, సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్ల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హోమియో వైద్యశాలలో హోమియో డాక్టర్ అందుబాటులో లేరని వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, త్వరలోనే ఆ పోస్టును భర్తీ చేసి సేవలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను పాటిస్తూ, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి రాము, తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సౌలభ్యం కోసం సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలి: కార్పొరేటర్ శ్రావణి

**సుజాతనగర్ మే 6 ప్రభాతవార్త:**



ప్రజా పాలనప్రగతి ప్రణాళిక లో భాగంగా కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 వ డివిజన్ పరిధిలోని రైతు వేదిక లో కొత్తగూడెం సహకార సంఘం చైర్మన్ మండే వీర హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతు సంక్షేమ అవగాహన సదస్సు లో భాగంగా 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ కొత్తగూడెం సొసైటీ పరిధిలో భూమి కలిగి అర్హత ఉన్న రైతులకు కొత్త సభ్యత్వం ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని,రైతులకు అవసరమైన ట్రాక్టర్లు,వ్యవసాయ పరికరాలు సబ్సిడీ పైన ఇప్పించాలి. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించాలని కోరుతున్నాం. మండలంలో యూరియా కొరత లేకుండా సరిపోను నిల్వలు ఎండాకాలం ముగియక ముందే నిలువ ఉంచేలా చర్యలు తీసుకోవాలి.ముఖ్యంగా సుజాతనగర్ మండల కేంద్రంలో రైతుల సౌలభ్యం కోసం సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేసి రైతులకు గేదేలు, గేదల షెడ్ నిర్మాణం కొరకు లోన్ ల ప్రక్రియ సులభతరం చేయవలసిందిగా సూచించారు.నాబార్డ్ నిధుల ద్వారా వ్యవసాయ రంగ అనుబంధ ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసి కార్పొరేషన్ పరిధిలో ఉపాధిహామీ కోల్పోయిన వ్యవసాయ కూలీలకు జీవనోపాధి పెంచి వారి జీవనప్రమానాలు మెరుగుపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు ,సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్ ,వ్యవసాయ అధికారులు,సొసైటీ బాధ్యులు, అన్ని బ్యాంక్ ల మేనేజర్ లు, వివిధ పార్టీల నాయకులు,మండల రైతులు పాల్గొన్నారు.

## భద్రత వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్, మే 6, ప్రభాతవార్త:**

పాల్వంచ సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు భద్రత వారోత్సవం సందర్భంగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎన్వీ నందయ్య మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది తమ రోజువారీ పనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తగా పనులు నిర్వహించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరికరాలను సరిగా వినియోగించే విధానం,ప్రమాదం జరిగినపుడు తీసుకోవాల్సిన అత్యవసర ప్రథమ చికిత్స చర్యలు వంటి అంశాలపై సిబ్బందికి వివరణ ఇచ్చారు.ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సహాయ డివిజన్ ఇంజనీర్, టౌన్1, టౌన్2, గ్రామీణ మరియు ములకలపల్లి సెక్షన్లకు చెందిన సహాయ ఇంజనీర్లు,మహ్మద్ రహీముల్ హుస్సేన్సహాయ డివిజన్ ఇంజనీర్,పాల్వంఫోర్‌మన్‌లు,సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌లు,లైన్ ఇన్‌స్పెక్టర్‌లు, లైన్‌మెన్‌లు,అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, సబ్ ఇంజనీర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పంట అవశేషాలకు మంట మిగిల్చిన కన్నీటి గాధ

- భూతల్లికి సమీప పోలాలకు నష్టదాయకంగా మారిన పరిస్థితి
- పాతర్లపాడు సంఘటనకు మూలం ఏంటి?
- వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు ఏం చెప్తున్నారు

మధిర మే 6 ప్రభాతవార్త :

వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉన్న నియోజకవర్గ పరిధిలో అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రంలోనూ రైతులు కొన్ని ఆలోచనలతో చేస్తున్న పనులు లాభాలను తీసుకురాకపోగా పొలాలలో భూసారం తగ్గిపోయి సమీప సాగు ప్రక్రియలో ఫలాలు పంటలు నష్టపోయే పరిస్థితిలకు కారణం అవుతున్నాయి.. ప్రధానంగా పత్తి మొక్కజొన్న పంటలు కోతలు పూర్తయిన తర్వాత అనేక మంది రైతులు మిగిలిన సోప్ప పత్తి కర్రలను కుప్పలుగా వేసి తగలబెట్టే పరిస్థితులు మనం చూస్తూనే ఉంటాం. సాధారణంగా రైతాంగం ఈ చర్యలను భూమికి తర్వాతి పంటను సాగు చేసేందుకు బలాన్ని చేకూరుస్తుందని ప్రత్యక్షంగా ఈ పంటల అవశేషాలను (వేస్ట్) ను తరలించే పరిస్థితి లేని కారణంగా మరికొంతమంది వాటిని తగలబెట్టేందుకు సిద్ధమవుతుండడం జరుగుతుందనేది ఓ వాదన.

అయితే ఈ చర్యలు రైతుల నమ్మకాన్ని నమ్ము చేసేవి మాత్రమే అనేది శాస్త్రీయంగా నిర్ధారణ చేయడం తెలుసుకోవాల్సిన అంశం.

పంటల సాగు తర్వాత భూమికి భూసారాన్ని బలాన్ని పెంచేందుకు ఇవి ప్రత్యక్షంగా దోహదపడకపోగా భూమిలో ఉన్న సారం ఎర్రలు వర్మీగా రూపాంతరం చెందే ఇతర పరిస్థితులు కనుమరుగయ్య పరిస్థితి పంటలను తగలబెట్టడం ద్వారా కొనసాగుతుందనేది శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల అభిప్రాయము నిజం కూడా..

## - పాతర్లపాడు సంఘటన దేనికి సంకేతం

ఇటీవల నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం లో చోటుచేసుకున్న పంట అవశేషాలకు నిప్పు పెట్టుకునే అనాలోచిత ఆలోచన సుమారు 20 ఎకరాల మొక్కజొన్న పంటను కాల్చి బూడిద చేయడం చినుకు చినికి గాలి వానల మారి సమీపంలో ఏర్పాటు చేసిన దాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లో నిలువ చేసి ఉన్న క్వింటాళ్లకొద్ది ధాన్యం గంటలకు ఆహుతి కావడం ప్రత్యక్షంగా తెలిసిందే. ఈ సంఘటనలో కారకులు ఎవరు ఏ రైతు తన పొలంలోని మొక్కజొన్న చొప్పకు నిప్పంటిచ్చాడు అనేది పక్కన పెడితే దాని పర్యావసానం అగ్ని కీలల రూపంలో దావాణలంగా మారి 50కి పైగా మూగజీవాలను సైతం పొట్టన పెట్టుకున్న పరిస్థితి. ఈ ప్రమాదంలో సుమారు రెండు కోట్ల రూపాయల మేర రైతులకు నష్టం వాటిల్లింది అనేది అనధికారి క అంచనా అయితే ప్రమాదానికి లోనైన నష్టం ను భర్తీ చేయడం జరిగేనా అనేది ప్రశ్నగానే మిగిలింది ఇందుకు కారణం అకాల వర్షాలు ప్రకృతి విపత్కర పరిస్తితులు ఉత్పనమైనప్పుడు మాత్రమే ప్రభుత్వాలు పరిహారాన్ని అందించేందుకు సిద్ధమవుతాయి చింతకాని మండలంలో జరిగిన ఈ సంఘటన కు ముందస్తు ప్రణాళిక ఏమీ లేకపోయినా రైతాంగం ఏళ్లుగా కొనసాగిస్తున్న పంటలను కోతల తర్వాత మిగిలిన చెత్తను కాల్చివేసే చర్య ప్రత్యక్షంగా కారణంగా మారింది అనేది ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన అంశం.

## - శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు ఏమంటున్నారంటే

రైతులు పంటలు సాగు చేసి కోతలు పూర్తయిన తర్వాత వాటి అవశేషాలను కాల్చడం ద్వారా భూసారం తగ్గిపోయి పంటలకు బలాన్ని చేకూర్చే సూక్ష్మజీవులు వానపాము లాంటి చనిపోతాయని, ఇది తర్వాత పంటలకు నష్టాలు చేకూర్చుతాయని శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. అవశేషాలను కాల్చడం ద్వారా ఒక్కొక్క సందర్భంలో మంటలను నిలువరించలేని పరిస్థితుల వలన సమీప పొలాలకు గృహాలకు మంటలు వ్యాప్తి చెంది తీవ్రమైన నష్టాన్ని చేకూర్చే అవకాశాలుంటాయని కూడా పేర్కొంటుండడం గమనించాల్సిన విషయం.

## - రైతులారా ఆలోచించండి

మారుతున్న సాంకేతిక పరిజ్ఞాన ఫలాలను రైతాంగానికి అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవగాహన సదస్సులను నిర్వహిస్తూ పంటల సాగు పై రైతన్నకు సూచనలు చేస్తున్న సంగతి తెలిసిందే. భూసార పరిస్థితులు సాగునీటి అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ రైతులు పంటలను మార్పిడి విధానం ద్వారా సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులతోపాటు ప్రకృతి సహజ సిద్ధ విధానాలకు అనుకూలంగా పంటలను సాగు చేయవచ్చునని శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు గొంతు ఎత్తి చాటుతున్నారు. వ్యవసాయం చేసే రైతన్నకు తన భూమి పరిస్థితిలకు కనుగుణంగా ఏ పంట పంటలను సాగు చేస్తే మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు పొలంబాట తోపాటు ప్రతి గ్రామంలో రైతన్నల కోసం వ్యవసాయ క్షేత్ర సహాయకులను అందుబాటులో ఉంచింది. ఎప్పుడు మూస పద్ధతిలో కొనసాగే విధానాలకు స్వస్థపలికి తక్కువ రసాయన మందులను వినియోగించడం ద్వారా నాణ్యమైన పంటల సాగుకు దోహదపడే విధంగా రైతులు ఖరీఫ్ రబీ సీజన్లలో సాగుకు సమాయత్తం కావడం ద్వారా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలనార్జించవచ్చును అనేది ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ అభిప్రాయం. పాతర్లపాడు సంఘటన మూలంగా రైతాంగం సాగు పరిస్థితిలను అంచనా వేసుకుంటూ అడుగు వేయడం ద్వారా మధిర నియోజకవర్గంలో పాటు జిల్లాలో రైతన్నల భూముల్లో పచ్చని సిరులు రైతన్నల మోముళ్ళలో ఆనందం చూడవచ్చును అనేది సుస్పష్టం.




# నిర్మాణ కార్మికులు బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కార్మిక శాఖ అధికారి వెంగమాంబ

ముదిగొండ ప్రభాతవార్త:




తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలిలో అర్హులైన కార్మికులందరూ తమ పేర్లను నమోదు చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం కార్మిక శాఖ అధికారి వెంగమాంబ సూచించారు.ముదిగొండ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్మాణ కార్మికులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బీమా, ఆర్థిక సహాయ పథకాలను అర్హులైన ప్రతి కార్మికుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు.నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ప్రమాద బీమా, సహజ మరణ బీమా సహా పలు సామాజిక భద్రతా పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు బీమా సాయం ప్రభుత్వం అందజేస్తుందని వెల్లడించారు.మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు బీమా లబ్ధి పొందేందుకు అవసరమైన పత్రాలను సమర్పించాలని వెంగమాంబ సూచించారు. మరణానికి సంబంధించి లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ అసలు కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతిని సమర్పించాలన్నారు. ప్రమాద మరణం జరిగిన సందర్భంలో అదనంగా ఎఫ్ఐఆర్ ప్రతితో పాటు పోస్టుమార్టం నివేదికను జత చేసి మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హులైన కార్మికులు తమ హక్కులను తెలుసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భద్రతను పొందాలని ఆమె పిలుపునిచ్చారు.

# మొక్కజొన్న రాశి దగ్ధంతో రైతుకు భారీ నష్టం

- ఘటనాస్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**ముదిగొండ, ప్రభాతవార్త:** ముదిగొండ మండలంలోని ముత్తారం గ్రామ



పరిసరాల్లో జరిగిన మొక్కజొన్న రాశి దగ్ధ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించారు. సమీప గ్రామమైన వనంవారి కిష్టాపురానికి చెందిన రైతు షేక్ ఖాసిం కౌలుకు తీసుకున్న ఐదు ఎకరాల్లో పండించిన మొక్కజొన్నను రాశులుగా పోసి ఉంచగా, పక్క పొలాల నుంచి వ్యాపించిన మంటలతో సుమారు 200 క్వింటాళ్ల మొక్కజొన్న అగ్నికి ఆహుతైంది.ఘటన సమాచారం అందుకున్న వెంటనే అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఘటనాస్థలానికి



చేరుకుని క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. బాధిత రైతుతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ, జరిగిన నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, సాధ్యమైనంత మేర రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి సరిత, ఎంపీఓ కిషోర్, సొసైటీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి వీరప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి, గ్రామ పంచాయతీ అధికారి బాలకృష్ణ, ముత్తారం-కిష్టాపురం కార్యదర్శులు రాంబాబు, శ్రీను, వ్యవసాయ విస్తరణ అధికారి రవి, ముత్తారం-కిష్టాపురం సర్పంచులు లంజపల్లి మమత, పర్ణకోల సరళాదేవి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పర్యటన

- పలువురు నాయకులకు పరామర్శ

అశ్వాపురం,ప్రభాతవార్త, మే 06:అశ్వాపురం మండలంలోని పలు గ్రామ పంచాయతీ లలో పినపాక మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పర్యటించారు.మొండికుంట గ్రామ పంచాయతీ లోని పార్టీ నాయకులు మర్రి అశోక్ రెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. మామిళ్ళవాయి గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు తుమ్మలచెరువు మాజీ ఎంపిటిసి బొర్రా శ్రీను కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం అశ్వాపురం మండల సీనియర్ నాయకుడు కందుల కృష్ణార్జున రావు ఇటీవల కంటికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి పొందుతున్న



సందర్భంగా వారిని పరామర్శించి ఆరోగ్య విషయంలో వేసవి కాలం దృష్ట్యా శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి,మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,సర్పంచ్ లకావత్ రామారావు,మాజీ సర్పంచ్ లు కల్లేటి నరసింహారావు, పర్సిక సూరిబాబు,కొంద్రు రాజు,మడకం శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పరుచూరి నియామకం పట్ల పైడిపల్లి హర్షం....

బోనకల్, ప్రభాతవార్త:



రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా పరుచూరి మురళీ కృష్ణను నియమించటం పట్ల పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు వోనకల్ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మురళీకృష్ణ ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగుతున్నారని ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గానికి సాయపడేందుకు కమ్మ కార్పొరేషన్ వైస్ చైర్మన్గా నిర్మించిందని ఆయన తెలిపారు కమ్మ సామాజిక వర్గం లో పేదలను సామాన్యులను గుర్తించి వారికి కార్పొరేషన్ తరఫున సేవలందించాలని ఆయన ఆకాంక్షి ంచారు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు చావా వెంకటేశ్వరరావు పారా వెంకట మోహన్ రావు చేబ్రోలు వెంకటేశ్వర్లు చేబ్రోలు రమ తదితరులున్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి: ఎమ్మెల్యే

**- నిత్యావసరాల ధరల నివారణకు చర్యలు చేపట్టాలి**

**- ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి**

**- బస్టాండ్ సెంటర్లో ప్లకార్డులు, ఖాళీ సిలిండర్లతో ధర్నా**

**కొత్తగూడెం, మే 6 ప్రభాతవార్త:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుండటం వల్లే సామాన్య ప్రజలపై నిత్యావసర భారాలు విపరీతంగా పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా కూనంనేని మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు మండుతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నివారణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టకుండా, కార్పొరేట్ శక్తుల దోపిడీకి ఎర్రటి తివాచీ పరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని, వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇంధన కొరతపై ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికే లేదని, ఇప్పటికైనా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సామాన్యుడి గొంతుకై నిలబడతామని, ఈ పోరాటాలను గ్రామ గ్రామానికి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్ కె ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కల్పనా చౌదరి...

**రుద్రంపూర్, మే 6 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వలస ఆదివాసి గ్రామాలైన మధ్యగుంపు నుండి కొత్తూరు వరకు ఉన్న 18 గ్రామాలు ఇప్పటికీ ప్రాథమిక సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ గ్రామాల్లో గణనీయమైన జనాభా, ముఖ్యంగా చిన్నారులు నివసిస్తున్నప్పటికీ, విద్య, విద్యుత్, సురక్షిత తాగునీరు, ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరంగా ఉంది. బుధవారం జిల్లా కలెక్టర్‌ను కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి కలిశారు. ఈ 18 గ్రామాల్లో 12 గ్రామాలకు ప్రాథమిక పాఠశాలలు లేవు. కేవలం రెండు గ్రామాల్లో మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, మిగిలిన గ్రామాలు తాత్కాలికంగా ఎన్‌జీవోల సహాయంపై ఆధార పడుతున్నాయి. అదేవిధంగా 13 గ్రామాలు ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేకుండా చీకట్లోనే జీవనం సాగిస్తున్నాయి. కేవలం నాలుగు గ్రామాల్లో మాత్రమే పరిమితంగా



విద్యుత్ లేదా సోలార్ సదుపాయం ఉంది. తాగునీటి సమస్య కూడా తీవ్రమైనదే. గంద్రబండం వంటి గ్రామాలు ఇప్పటికీ వాగులపై ఆధారపడడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. అదనంగా, 11 గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పోషకాహారం, ప్రాథమిక ఆరోగ్య సేవలకు దూరంగా ఉన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత గ్రామాలకు తక్షణమే ప్రాథమిక సదుపాయాలు పాఠశాలలు, విద్యుత్, సురక్షిత తాగునీరు మరియు అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పరిపాలనను కోరడం జరిగింది. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# లంచం దందాలో సబ్ రిజిస్ట్రార్ డ్రైవర్ అరెస్ట్

**- ఖమ్మంలో ఏసిబి వల**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం వసూలు కేసులో ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ ఫహీంను ఏసీబీ అధికారులు మంగళవారం ఖమ్మం బస్టాండ్‌లో అరెస్ట్ చేశారు. గత నెల 6న ఏసీబీ డిఎస్పి వై. రమేశ్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్ట్రార్ ఎస్‌కే ఖదీర్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారి నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు బయటపడింది. దీంతో ఖదీర్‌ను అప్పట్లోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**- డ్రైవర్, మహిళ పాత్ర**

విచారణలో సబ్ రిజిస్ట్రార్ ఖదీర్ తన వద్ద ప్రైవేట్‌గా షబానా అనే మహిళతో పాటు డ్రైవర్ అబ్దుల్ ఫహీంను పెట్టుకున్నట్లు తేలింది. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారి నుండి వీరిద్దరూ డబ్బులు వసూలు చేసి ఖదీర్‌కు అందజేసేవారని ఏసీబీ అధికారులు గుర్తించారు. వీరి బ్యాంక్ అకౌంట్లను పరిశీలించగా దాదాపు రూ.3 లక్షల వరకు అక్రమ లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో పరారీలో ఉన్న డ్రైవర్ ఫహీంను ఖమ్మం బస్టాండ్‌లో అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితురాలు షబానా కోసం గాలింపు కొనసాగుతోందని చెప్పారు. ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ మాట్లాడుతూ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే చెల్లించాలి. ఎవరైనా అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండని సూచించారు.

# ఇష్ట రాజ్యాంగ డివైడర్లపై ఫ్లెక్సీలు

**- మరల రోడ్డు ప్రమాదాలు జరిగే వరకు చూస్తుంటారా..?**

**- అంటూ ప్రజల ఆగ్రహాలు**

**- పంచాయతీ అధికారులపై ఎదురవుతున్న ప్రశ్నలపర్వం**

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరి అభిమాన హీరో లేదా, రాజకీయ నాయకుల పై ఉన్న ప్రీతిని ఫ్లెక్సీల ద్వారా అభిమానులు చూపిస్తుంటారు. కానీ వీరి అభిమానం శృతిమించుతున్నాయంటూ ప్రజల ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొందరు డివైడర్ల పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం ఫ్లెక్సీ కి తగిలి వాహనంపై ఉన్న వ్యక్తి కిందపడి క్షణాల వ్యవధిలోనే తుది శ్వాస విడిచాడు. ఈ ఘటన భద్రాచలం పట్టణంలోని కొత్త మార్కెట్ సమీపంలో చోటు చేసుకుంది. నాడు పంచాయతీ అధికారులు ముందుగానే స్పందించి ఉంటే నిండు ప్రాణం బతికి ఉండేది అంటూ ప్రజలు నిలదీశారు. తర్వాత ఫ్లెక్సీల విషయంలో పంచాయతీ అధికారులు కొంత కటువుగా ఉన్నారు. కానీ ఇటీవల రాష్ట్ర మంత్రి వస్తుండడంతో అభిమానులు పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా చర్ల రోడ్డు వరకు ఫ్లెక్సీలను వేశారు. ఆ మంత్రి పర్యటన పూర్తి అయ్యి సుమారు వారం కావస్తున్నా ఇప్పటివరకు ఆ




ఫ్లెక్సీలను తొలగించలేదు. దీనికి కారణం ఏమై ఉంటుందోనని పంచాయితీ అధికారులే జవాబు ఇవ్వాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ అని మోనం వహిస్తున్నారా..? లేక మరే దైన కారణం ఉందా...? లేనప్పుడు ఎందుకు తొలగించడం లేదంటూ ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఉంచి మరో ప్రాణం బలయ్యే వరకు చూస్తుంటారా అంటూ మండి పడుతున్నారు. ఈ అంశంపై పంచాయతీ అధికారులు ఏ విధంగా సమాధానం ఇస్తారోనని ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఇంటికో మోటివేషనల్ స్పీకర్ ఊరికో ట్రైనర్ ఉండేలా కసరత్తులు

**- ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ గంప నాగేశ్వరావు**

**ఖమ్మంటౌన్, ప్రభాతవార్త :** ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ గంప



నాగేశ్వరావు ఆధ్వర్యంలో నడపబడుతున్న రీజియన్ 3 సభ్యుల వీడ్కోలు, ఆహ్వాన సమావేశం బుధవారం ఖమ్మంలోని సూర్య తేజా ప్రైమ్ లో నిర్వహించారు. నూతనంగా శిక్షణ పొందిన ట్రైనర్లు, సీనియర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను సుమారు 90 నూతన క్లబ్‌ల ప్రారంభించడానికి సభ్యులు సంసిద్ధత వ్యక్తం చేశారు. అలాగే స్కూల్స్ లో ప్రతిభకు పట్టం అనే కాన్సెప్ట్ తో ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాలు,పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు గ్రామీణ స్థాయి నుండి పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు టెక్నాలజీ.హ్యూమన్ రిలేషన్స్, గోల్ సెట్టింగ్స్ తదితర అంశాలపై ఉచితంగా అత్యుత్తమ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.ఇంపాక్ట్ ముఖ్య నినాదమైన ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ " విధానాన్ని పటిష్టంగా నిర్వహించడానికి ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఆకుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానికి రీజియన్ 3 అధ్యక్షులు నవాబ్ పాషా అధ్యక్షత జరిగిన సమావేశంలో నేషనల్ సెక్రెటరీ మారోజు రమేష్. వైస్ ప్రెసిడెంట్ డా.రాము గుడా. నేషనల్ నారి సెల్ డైరెక్టర్ధ ఆషా, కోఆర్డినేటర్ సుప్రియ కొత్తపల్లి, నేషనల్ లీడర్షిప్ డైరెక్టర్ యాదగిరి పోడి శెట్టి, నేషనల్ సర్వీస్ డైరెక్టర్ వీడీఎస్ ప్రసాద్, నేషనల్ టెక్నికల్ టీం మెంబర్ ఎస్కే ఖాజా బాబా. రీజియన్ 3( ఖమ్మం,మహబూబాబాద్,భద్రాద్రి కొత్తగూడెం సభ్యుల)సెక్రటరీ శ్రీనివాసరావు ముట్టబోయిన వీఐపీ మెంబెర్ విజయ సారథి,ఈపీఎస్ డైరెక్టర్లుగా సుధాకర్ రావు, భూక్యా కర్ణ, రీజియన్ పబ్లిక్ రిలేషన్ డైరెక్టర్‌లుగా గలిగి దస్తగిరి, కో డైరెక్టర్ లు నాగరాజు, దేవర వేములురి శ్రీనివాసరావు మద్దాలి శ్రీనివాస్, బిజినెస్ డైరెక్టర్ తేజావత్ ధనలక్ష్మి, బొమ్మగాని నరసింహారావు, సర్వీస్ డైరెక్టర్ జకీర్ హుస్సేన్, కో డైరెక్టర్ కమటం నాగేశ్వరావు,బండి రామచంద్ర రావు, లీడర్ షిప్ డైరెక్టర్ సౌజన్య,కో డైరెక్టర్స్ లింగయ్య,కేదార్ నారీ సెల్ రీజినల్ డైరెక్టర్ చంద్రకళ, కో డైరెక్టర్ పరిమళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అందరిని శాలువాలతో సత్కరించారు.

## భద్రత వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్, మే 6,ప్రభాతవార్త:** పాల్వంచ సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు భద్రత వారోత్సవం సందర్భంగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎన్వీ నందయ్య మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది తమ రోజువారీ పనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తగా పనులు నిర్వహించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరికరాలను సరిగా వినియోగించే విధానం,ప్రమాదం జరిగినపుడు తీసుకోవాల్సిన అత్యవసర ప్రథమ చికిత్స చర్యలు వంటి అంశాలపై సిబ్బందికి వివరణ ఇచ్చారు.ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సహాయ డివిజన్ ఇంజనీర్, టౌన్1, టౌన్2, గ్రామీణ ములకలపల్లి సెక్షన్లకు చెందిన సహాయ ఇంజనీర్లు, మహ్మద్ రహీముల్ హుస్సేన్‌సహాయ డివిజన్ ఇంజనీర్, పాల్వంఫోర్‌మన్‌లు, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌లు,లైన్ ఇన్‌స్పెక్టర్‌లు, లైన్‌మెన్‌లు,అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, సబ్ ఇంజనీర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట పడతాం...

**- డిఆర్డిఓకి సమ్మె నోటీసు ఇచ్చిన వివోఏ జేఏసీ నాయకులు..**

**- ఈనెల 18 నుండి విధులను బహిష్కరిస్తామని నోటీస్**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త మే 6:**

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 18వ తేదీ నుండి సమ్మెబాట పడతామని ఖమ్మం జిల్లాకు చెందిన ఐకెపి వివో ఏల జేఏసీ సంఘం నాయకులు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం డి ఆర్ డి ఓ కి సమ్మె నోటీసు ఆ అందజేశారు . ఐకేపీ జేఏసీ సంఘ ప్రతినిధులు కలెక్టరేట్లోని డిఆర్డిఓ ఛాంబర్ లో ఆయనను కలసి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఇంతవరకు తమ సమస్యలను పరిష్కరించిన నాథుడు లేడని అన్నారు .గత 30 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పట్ల ఏ ప్రభుత్వం వచ్చిన నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పనులను తమతో చేయించుకుంటున్నప్పటికీ వేతనాలను పెంచడంలో మాత్రం ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. తమకు ప్రతినెల కనీస వేతనం 20 వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివోఏ లందరినీ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, అనేక సంవత్సరాల నుండి వివో ఏలుగా పనిచేస్తున్న వారిలో అర్హత ఉన్న వారిని సీసీలుగా గుర్తించి వారికి ప్రమోషన్లు అందజేయాలని ,వీటితోపాటు ప్రతి వివో ఎక్కు సాధారణ



ఆరోగ్య భీమా 20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని , ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, జీవో 58 ని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు .తమ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివోఏలు సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు . బి ఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించటం లేదనే ఉద్దేశంతోనే తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరితెచ్చుకున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ మహిళలమైన తమ సమస్యలను పరిష్కరించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అనేక రకాల విధులతో సతమతమవుతున్నామని అయినప్పటికీ వేతనాలను పెంచడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె నోటీస్ అందించిన వారిలోఅధ్యక్షురాలు మణెమ్మ,కార్యదర్శులు శ్రీలక్షి ్మ కొమరభత్తిని విజయ కుమారి, మమత, వెంకట్రామమ్మ,వి పద్మ, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ,కోశాధికారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బొమ్మ శ్రీరామ్ నియమాకం పట్ల ఆకుల గాంధీ హర్షం

**ఖమ్మం అర్బన్, మే6(ప్రభాతవార్త):**



మున్నూరుకాపు సహకార సంస్థ (కార్పోరేషన్ లిమిటెడ్) ఛైర్మన్ గా ప్రముఖ న్యాయవాది బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని నియమించడం పట్ల మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ హర్షం వ్యక్తం చేశారు.శ్రీరామ్ తండ్రి,మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్లు మున్నూరుకాపులతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, సముద్ధరణకు విశేష కృషి చేశారని,ఆయనతో తనకు సన్నిహిత సంబంధాలు ఉండేవని గాంధీ గుర్తు చేసుకున్నారు. న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా,మున్నూరుకాపు సంఘం ప్రముఖుడిగా శ్రీరామ్ అందిస్తున్న విస్తృత సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయన్ను ఛైర్మన్ గా నియమించారని గాంధీ పేర్కొన్నారు.ఇదేవిధంగా శ్రీరామ్ మున్నూరుకాపులతో పాటుగా పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి కృషి సల్పుతూ ప్రజా జీవితంలో మరింత గొప్పగా ఎదగాలని ఆకుల గాంధీ ఆకాంక్షి స్తూ,ఆయనకు,వైస్ ఛైర్మన్ గా నియమితులైన అల్లం భాస్కర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎర్రని వెలుగులతో థలసేమియా బాధితులకు భరోసా..

**- "లైట్ అప్ రెడ్" పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టి.ఎస్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి**

**ఖమ్మం వైద్య విభాగం,మే6(ప్రభాతవార్త):**

రక్తం లేక వాడిపోతున్న తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. మే 8న ఖిప్రపంచ తలసేమియా దినోత్సవంఖి నిర్వహించనున్న సందర్భంగా ఖమ్మం తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ రూపొందించిన ~లైట్ అప్ రెడ్థ్ అవగాహన పోస్టర్ను ఆయన బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కురపాటి ప్రదీప్ కుమార్ కలెక్టర్ను కలిసి,



హైదరాబాద్, ఖమ్మం కేంద్రాల ద్వారా వందలాది మంది బాధితులకు తాము అందిస్తున్న ఉచిత రక్తమార్పిడి సేవలు, వైద్య సహాయం గురించి వివరించారు. తలసేమియా రహిత సమాజం కోసం సొసైటీ చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు సమాజం అండగా ఉందనే ధైర్యాన్ని ఇచ్చేందుకు ఈసారి వినూత్నంగా ~లైట్ అప్ రెడ్థ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 7, 8 తేదీల సాయంత్రం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, ఇళ్లను ఎరుపు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ ఎర్రని కాంతులు బాధితుల పట్ల మన సంఘీభావాన్ని చాటడమే కాకుండా, వ్యాధి నివారణపై ప్రజల్లో గొప్ప ఆశను, అవగాహనను కలిగిస్తాయని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ పిలుపునకు స్పందించి, ఎర్రని దీపాలు వెలిగించి బాధితుల కుటుంబాల్లో భరోసా నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం, మే 06, ప్రభాతవార్త:**



జిల్లాలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు.లకారం ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఖానాపురం హవేలీ ఊర చెరువు నుంచి ధంసలాపురం వరకు నిర్మిస్తున్న ట్రంక్ మెయిన్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధంసలాపురం వద్ద ఎస్టీపీ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని సమీప చెరువులకు విడుదల చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ట్రంక్ మెయిన్కు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన చిన్నపాటి పనులను వచ్చే రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి ఉపయోగానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ పనులు తనిఖీ సందర్భంగా పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, క్రీడా కోచ్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

**- ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన**

**- ప్రత్యుత్తరం రాసిన రైల్వే మంత్రి వైష్ణవ్**

**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త,మే 06:**

భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి, కొవ్వూరు రైల్వే లైన్లు ఏర్పడితే తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉంటుందని ఆయన మంత్రికి వివరించారు. ఈ వినతికి



స్పందించిన అశ్విని వైష్ణవ్ ఈ సూచనను రైల్వే ఉన్నతాధికారుల పరిశీలనకు పంపామని, పూర్తికాగానే తదుపరి చర్యలు చేపడతామని కేంద్రమంత్రి ఎంపీ రవిచంద్ర కు రాసిన ప్రత్యుత్తరంలో బదులిచ్చారు.

# రెండు అనాధ మృతదేహాలకు అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్,మే6(ప్రభాతవార్త):**

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న రెండు అనాధ మృతదేహాలకు అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు బుధవారం నిర్వహించారు.ఇటీవల మధిర జి ఆర్ పి పోలీస్ పరిధిలోని జగ్గయ్యపేట లైన్లో గుర్తుతెలియని వ్యక్తి రైలు పట్టాల వద్ద కుళ్ళిపోయిన దశలో ఉండగా రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినారు అలాగే ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలోని మద్దులపల్లి వద్ద సాగర కాలవలో



కుళ్ళిపోయి గుర్తుపట్టలేనంత స్థితిలో మగ మృతదేహం లభ్యం కాగా మృతదేహాన్ని పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినారు ఈ రెండు మృతదేహాల కొరకు ఎవరూ రానందున ఈ కుళ్ళిపోయిన మృతదేహాలు దుర్వాసన వస్తుండగా అనాధ మృతదేహాలుగా భావించిన పోలీసు వారు పోస్టుమార్టం చేయించి అనంతరం మృతదేహాలను దహన సంస్కారం చేయమని పోలీసులు లిఖితపూర్వకంగా అన్నం ఫౌండేషన్ కి పత్రం ఇవ్వగా పోలీసుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాలను మార్చురీ నుండి స్వాధీనం చేసుకున్న అన్నం ఫౌండేషన్ బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను నివారించాలి

### మణుగూరు పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, మే 06:**

రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మణుగూరు పట్టణంలో బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు డీజిల్ లేక రైతాంగం ట్రాక్టర్లు నడపలేక పంటలకు ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. రవాణా వ్యవస్థ పూర్తిగా కుంటుపడి పోతా ఉందని లారీలకి ఇబ్బందికరంగా మారిందని, ప్రతి ఒక్క కుటుంబం వీటి మూలంగా ఏదో ఒక రూపాన సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మొన్నటి వరకు యుద్ధం పేరుతో గ్యాస్ దొరకడం లేదని కుంటి సాకులు చెప్పారని నేడు ఏమైందని ఉన్నటువంటి వాటిని బ్లాక్ మార్కెట్లలో అధిక రేట్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు తప్ప సామాన్యుడు బాధలు కష్టాలు తీర్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వీటిపై దృష్టి సారించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత నివారించి



అందరికీ అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీ ్మనారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు మంగి వీరయ్య, సర్పంచ్ చీడ0 ఉషారాణి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, వార్డు మెంబర్ నిరోష,,శ్రీ యాను, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్ కార్యవర్గ సభ్యులు నోముల రవి కన్నెబోయిన ప్రసాద్, కనీతి సత్యనారాయణ ,గోపిశెట్టి శివయ్య, బోసెట్టి సంపత్, అడబాల ప్రవీణ్, బొగ్గు సంఘం కార్యదర్శి యాకూబ్ ,రంజిత్ రంగు ఆంజనేయులు, బాడిశ హనుమయ్య, విష్ణు, పల్లపు వెంకటేశ్వర్లు, అవినాష్ రెడ్డి, గడ్డి కొప్పులరాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## గ్యాస్,పెట్రోల్ ధరల పెంపుపై నిరసన

**పినపాక, ప్రభాతవార్త, మే 06:**



గ్యాస్,పెట్రోల్,డీజిల్ కొరతను నివారించి దిగుమతులను పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి తోగటి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా అయన బుధవారం సీపీఐ పార్టీ అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలో వరి పంటల కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, గ్యాస్, పెట్రోల్,డీజిల్ కొరత లేదని చెప్పే పాలకులు పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఒక్కొక్క సిలిండర్ పై అదనంగా అమ్ముతున్నారు. గ్యాస్,పెట్రోల్,డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోహర చారి,సహాయ కార్యదర్శులు కప్ప వెంకటేశ్వర్లు,రమేష్ ఐలయ్య,వర్షా నరసింహారావు, హమాలీల సంఘం నాయకులు కుర్రి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ కలిసిన టిబిజి కెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 06:**

మణుగూరు ఏరియా లో సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ ఏజెన్సీ ద్వారా సింగరేణి కార్మికులకు అందవలసిన హెచ్. పి గ్యాస్ సిలిండర్ లు లెక్క పత్రం లేకుండా పక్కదారి పట్టడం దానివల్ల ఏరియాకు గ్యాస్ సరఫరా నిలుపుదల చేయడంతో ఏరియా కార్మికులు, అధికారులు పడుతున్న ఇబ్బందుల పై మణుగూరు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ యాజమాన్యం స్పందించిందని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు.. బుదవారం హిందుస్థాన్ పెట్రోలియం తెలంగాణ రాష్ట్ర సెల్స్ అధికారి పవన్ మణుగూరు సింగరేణి హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ నీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించెందుకు రాగ మణుగూరు ఏరియా కు నిలుపుదల చేసిన గ్యాస్ సరఫరా పంపిణీ సరఫరా సక్రమంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై ఆయన సానుకూలంగా స్పందించారని ఆన్ లైన్ ద్వారా క్యాష్ పేమెంట్ కట్టిన వారికి గురువారం నుంచి అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా



గ్యాస్ సరఫరా పంపిణీ చేస్తామని, అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా క్యాష్ పేమెంట్ రెసిప్ట్ లు గోడౌన్ దగ్గరకు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబార్ రాజ శేఖర్, బ్రాంచి నాయకులు జంగం రాజ్ కుమార్, బొద్దుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాత వార్త, మే 06:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీ ఎం దుర్గం రాంచందర్ బుధువారం స్థానిక జీ ఎం కార్యాలయంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి సైన్స్ ఒలింపియాడ్లో సింగరేణి పాఠశాల తరపున పాల్గొని ప్రధమ సాధించిన విద్యార్థులను, ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణి పాఠశాల లో పదవ తరగతి లో 98 ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్. హంసనందిని (547 మార్కులు), జి. సంకీర్తన (545 మార్కులు), కె. శ్రీకృష్ణ కౌశిక్ (543 మార్కులు) తో పాటు 500 కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) ఎస్ రమేష్, సింగరేణి హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ ఆర్. కల్యాణి, ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు..

### - రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 6:**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు



పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలిరాగా వారి నడుమ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బర్త్ డే కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అందించేశారు. అనంతరం సామాజిక సేవలో భాగంగా కార్యకర్తలు రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు, శివసైదులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 06:**

అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోపినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్వయంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై,నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలుఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ బాబు,గాదె కేశవరెడ్డి, బూరెడ్డి వెంకట రెడ్డి, ఊసా అనిల్ కుమార్,గొల్లపల్లి నరేష్ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులకు చెరువు మట్టి ఉచితం

### - చెరువు మట్టి వల్ల పెట్టుబడి ఖర్చులు ఆదా

### - ఇరిగేషన్ డి ఈ రమేష్ బాబు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 06:** చెరువుల్లో మట్టి రైతులకు తమ పంట పొలాల్లో చల్లుకోవడానికి ఉచితంగా అందజేస్తున్నామని నీటిపారుదల శాఖ డి ఈ రమేష్ బాబు అన్నారు. అశ్వాపురం రైతు వేదికలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే లక్ష ్యంతో చెరువుల్లో పేరుకుపోయిన సారవంతమైన మట్టిని రైతులు తమ వ్యవసాయ పొలాలకు ఉచితంగా తరలించుకోవచ్చని వారు అన్నారు, మట్టిని తీసుకెళ్లాలనుకునే రైతులు తప్పనిసరిగా మండల నీటిపారు గల ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యాలయంలో ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. చెరువులో మట్టి పంటపొలాలకు చల్లుకోవడం వల్ల భూమి సారవంతమై గంటలకు అధిక పోషకాలు అందుతాయని, ఈ మట్టిలో నత్రజని భాస్వరం పటాస్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయని,ఇది పంట దిగుబడును పెంచడంలో తోడ్పడుతుందన్నారు. ఈ మట్టిని చల్లడం వల్ల రసాయనీరుల వాడకం గణనీయంగా తగ్గి పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయన్నారు. వాణిజ్య అవసరాల కోసం కూడా నిర్దేశిత రుసుము చెల్లించి మట్టిని తోలుకోవచ్చు అన్నారు. సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు కూడా ఈ విషయాలని గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు.

## ఎమ్మెల్యే పాయం కు శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 06:** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు అశ్వాపురం మండల రేషన్ డీలర్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జన్మదిన వేడుకలను నిర్వహించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వరరావు, డీలర్లు వినయ్, వంశీ, సత్యవతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# రైతే రాజు.. సంక్షేమమే లక్ష్యం

- ఇల్లందు మార్కెట్ యార్డులో ఘనంగా రైతు వారోత్సవం
- చైర్మన్ బానోత్ రాంబాబు ఆధ్వర్యంలో విశేష స్పందన
- జొన్న బస్తాల పంపిణీ, నిల్వ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశం



**ఇల్లందు, మే 6,ప్రభాతవార్త:**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, సాగులో రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన రైతు వారోత్సవం ఘనంగా జరిగింది.మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. రైతు సమస్యల పరిష్కారంలో చైర్మన్ చురుకైన పాత్ర పోషిస్తూ, మార్కెట్ యార్డులో వసతుల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు స్పష్టమైంది.కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మార్కెట్ యార్డును పరిశీలించి, నిల్వ ఉన్న ధాన్యం తరలింపు, జొన్న బస్తాల పంపిణీపై జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, గిడ్డంగుల్లో నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.చైర్మన్ బానోత్ రాంబాబు మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకు పంట రుణాలపై అవగాహన కల్పిస్తూ, దళారులను ఆశ్రయించకుండా నేరుగా బ్యాంకులను వినియోగించుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డులో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి (ఇంచార్జ్), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# చెరువుల మట్టి ఉచితంగా తీసుకెళ్లొచ్చు : డిఈ

**గుండాల, మే 6 ప్రభాతవార్త:**
మండలంలోని చెరువుల మట్టి ఉచితంగా తీసుకెళ్లవచ్చని నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాసరావు. ఏయి. చ్నేన్న పృద్వితేజ. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువుల్లో నీటి సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని ప్రభుత్వ చొరవతో ప్రజలకు ఎవరికి అవసరమైన మట్టిని వారి ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇతర వాహనాలు ద్వారా తీసుకెళ్లొచ్చు అని ఆ లేఖలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని నీతిపారుదల శాఖ అధికారులు కోరారు. మట్టి అవసరం ఉన్న రైతులు నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

# మురుగుపై సర్పంచ్ "శంఖారావం".. దశాబ్ద కాలపు సమస్యకు పరిష్కారం

- స్వయంగా కాలువ పూడిక తీసిన సర్పంచ్ ఏపే శంకర్
- ప్రజారోగ్యమే నా మొదటి ప్రాధాన్యత చల్లసముద్రం సర్పంచ్ స్పష్టీకరణ



**ఇల్లందు , మే 6,ప్రభాతవార్త:**
ప్రజా సేవలో పదవి ముఖ్యం కాదు.. బాధ్యత ముఖ్యమని చల్లసముద్రం గ్రామ సర్పంచ్ ఏపే శంకర్ నిరూపించారు. గ్రామపంచాయతీలోని ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో, ఆయన బుధవారం ముకుందాపురం (క్యాంపు) సెంటర్‌లో పారిశుద్ధ్య పనులను స్వయంగా చేపట్టారు.



**- దశాబ్ద కాలంగా అపరిశుభ్రత..**
గత పదేళ్లుగా క్యాంపు సెంటర్‌లోని సైడ్ డ్రైనేజీ కాలువలు పూడిక తీయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వల్ల గ్రామస్తులు విష జ్వరాల బారిన పడుతున్నారని స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. గత పాలకుల నిరక్ష్యం వల్ల పేరుకుపోయిన ఈ మురుగు సమస్యను పరిష్కరించాలని కోరారు.

**- క్షేత్రస్థాయిలో సర్పంచ్ పర్యవేక్షణ**
గ్రామస్తుల విన్నపానికి తక్షణమే స్పందించిన సర్పంచ్ ఏపే శంకర్, ఉపసర్పంచ్ గుగ్గిల నరేష్‌తో కలిసి బుధవారం ఉదయాన్నే రంగంలోకి దిగారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వయంగా కాలువల్లోని మురుగును, మట్టిని తొలగించారు. ఒక ప్రజాప్రతినిధి హోదాలో ఉండి కూడా సాధారణ కార్మికుడిలా పూడిక తీయడం చూసి గ్రామస్తులు ఆశ్చర్యం మరియు హర్షం వ్యక్తం చేశారు.గ్రామస్తుల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదు. పదేళ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించడం నా బాధ్యత. ప్రతి గల్లీలో పారిశుద్ధం మెరుగుపడే వరకు మా కృషి కొనసాగుతుంది. మాజీ సర్పంచ్ కల్తీ సుభద్ర కాలం తర్వాత మళ్లీ ఇప్పుడే పనులు జరుగుతున్నాయని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యకుటమి నాయకులు నరాటి వెంకటేశ్వర్లు, బండారి వెంకన్న, సట్ల శ్రీనివాస్ గౌడ్, మోడెం కోటయ్య గౌడ్, ఆయిల్ నారాయణ గౌడ్, యాకయ్య గౌడ్, కొత్త యాదగిరి గౌడ్, కాటూరి సతీష్‌లతో పాటు గ్రామ పెద్దలు జర్నలిస్ట్ శోభన్, ఐలు సూరయ్య, జొన్నలగడ్డ సిద్దయ్య, ఉర్లకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్క్ ప్లానింగ్ ఫలితాల్లో హార్వెస్ట్‌కి అగ్రస్థాయి ర్యాంకులు

**ఖమ్మం విద్యా విభాగం మే 6, ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో "ఆర్కిటెక్చర్" "ప్లానింగ్" విద్యనభ్యసించుటకు ఎన్.టి.ఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బిఆర్క్ ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించినట్లు బంధవారంఖిహార్వెస్ట్ ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాంటెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపాల్ ఆర్ పార్వతిరెడ్డి తెలిపారు.గత ఏప్రిల్ నెలలో నిర్వహించిన మెయిన్స్ రెండోదఫా బిఆర్క్ ప్లానింగ్ పరీక్ష పలితాలు ఎన్.టి.ఏ. వారు ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యార్థి చామర్తి. క్రిష్ణ మాధుర్ ఆల్ ఇండియా ఓ పిన్ కేటగిరి లో 77 వర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానం లో నిలిచారన్నారు. వివిధ కేటగిరిలలో . సాయిచరణ్ అలిండియా 4వ కేటగి రి ర్యాంకు, ఎ రుత్విక్ అలిండియా 10వ ర్యాంకు , జయదేవ్ అలిండియా 39వ ర్యాంకు, జ్యోత్స అలిండియా 137 వ ర్యాంకు బి. విజయ్ అలిండియా 153 క్యాటగిరీ ర్యాంకు, బి. భువనేష్ అలిండియా 173 ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ప్లానింగ్ విభాగంలో యం.సాయి చరణ్ ఆలీ ఇండియా 4వ కేటగిరీ ర్యాంకు,పి. జయదేవ్ అలిండియా 394 కేటగిరీ ర్యాంకు సాధించారని వారు వివరించారు. విద్యార్థినీ ,విద్యార్థులను అభినందించి, భవిష్యత్ లో మరిన్ని విజయాలను సాధించాలని అభిలషించారు.

# ఘనంగా లక్ష్మీపురంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ

- పూజల్లో పాల్గొన్న ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు
- శాస్త్రోక్తంగా హోమాలు, వేద మంత్రాలతో కార్యక్రమం
- ఆలయ అభివృద్ధికి రేగా రూ.50 వేల విరాళం

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**- ఆలయ అభివృద్ధికి రేగా విరాళం**
ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ఠను శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమాలు, ప్రత్యేక పూజలతో ఆలయం పుణ్యక్షేత్రంగా మారింది. ఈసందర్భంగా భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద ఎత్తున తరలివచఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రూ.50 వేల నగదు విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి, ఉప సర్పంచ్ యారం పున్నారెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, పాలెం దివాకరరెడ్డి తదితర నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహం, భక్తి శ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది.



# త్రాచు పామును పట్టుకున్న ప్రాణధార ట్రస్ట్..

**లక్ష్మీదేవిపల్లి, మే 6 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారుకొండ రామవరం పంచాయతీలోని మారుమూల గ్రామం ఓ ఇంట్లో తాచుపాము వచ్చిందని గత అర్ధ రాత్రి ఫోన్ రావడంతో ప్రాణదార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ బాబు, సభ్యులు శ్రీకాంత్ (చోటు), బబ్లూ వెంటనే బయలుదేరి వెళ్ళేసరికి ఇంట్లో ఇరుకైన రెండు గోడల మధ్యలో ఉన్నట్టు తెలిపారు. ఎన్ని రకాలుగా 4 గంటలు ప్రయత్నించినా ఆ పాము బయటకు రాలేదు. కనిపించనూ లేదు. ఎలాగైనా పట్టాలని సంకల్పంతో చివరికి గోడను పగలగొట్టి బుసలు కొడుతున్న (నాజా నాజ) స్పెక్టికల్ కోబ్రా స్నేక్‌ను సురక్షితంగా బంధించడంతో ఆ కుటుంబ సభ్యులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వారికి అవగాహన కల్పించి రాత్రి వేళ భద్రపరిచి అటవీ శాఖ అధికారులకు సమాచారం మేరకు ఈరోజు అటవీ ప్రాంతంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాణధార ట్రస్ట్ ఫౌండర్ మెంబర్, (భద్రాచలం మైనార్టీ వెల్ఫేర్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపల్) జీ. రాజసమయ్య పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## విశ్వహిందు పరిషత్ డిమాండ్

**అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జై శ్రీరామ్ అని అరిస్తే పై నుండి పైసలు రాలుతాయా అని మాట్లాడటాన్ని విశ్వహిందు పరిషత్ నాయకులు తనికెళ్ళ సత్య రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో అశ్వారావుపేట విశ్వహిందు పరిషత్ ప్రఖండ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆమె ఈ విధంగా శ్రీరామున్ని, హిందువు





లని అవమానం చేయడం క్షమించరాని నేరమన్నారు. జై శ్రీరామ్ అని పరవశించే రామ భక్తులు, హిందువులు ప్రభుత్వానికి పైసలు రాలుస్తున్నారని మంత్రి గుర్తుంచుకోవాలన్నారు. 2025!!26 సంవత్సరంలో భద్రాద్రి దేవాలయం రూ.83.76 కోట్లను ప్రభుత్వానికి రాల్చిందని, భద్రాద్రి ఆలయమే కాకుండా తెలంగాణలో ఉన్న వందలాది రామాలయాలు జైశ్రీరామ్ అనే రామ భక్తులైన హిందువులు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానిక పైసలు రాలుస్తున్నారని అన్నారు. రాముడుని, హిందువులను అవమానకరంగా మాట్లాడిన మంత్రి కొంఆ సురేఖ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం ఆమెను మంత్రి పదవి నుండి తొలగించాలని, ఆమె తన మాటలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ప్రఖండ సభ్యులు పాల్గొన్నారు.

# అనంతారం తండాలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట

**కారేపల్లి మే 6 ప్రభాతవార్త ;;**
సింగరేణి మండలం అనంతారం తండాలో బుధవారం ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి విగ్రహంతో పాటు బొడ్రాయి, ముత్యాలమ్మ, పోలేరమ్మ, పోతురాజు తదితర విగ్రహాలను ఘనంగా ప్రతిష్ఠించారు. ధ్వజస్తంభ, నాభిశిల ప్రతిష్ట తో పాటు దేవత విగ్రహాల ప్రతిష్ట సైతం ఇల్లందు వాస్తవ్యులు ప్రసన్న స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమ, మంగళ వారాలు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బుధవారం ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామిని ఇతర దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విగ్రహ ప్రతిష్టకు సహకరించిన గ్రామస్తులకు ఆలయ నిర్వహణ కమిటీ వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఫుట్‌పాత్ వ్యాపారులకు గొడుగుల వితరణ

**దమ్మపేట, మే 6 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేటలో ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకుంటున్న కడు నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట ఆధ్వర్యంలో మంగళవారం



మూడు పెద్ద గొడుగులు ఏర్పాటు చేశారు. వేసవిలో వారు వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా వీటిని అందించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షులు అంకత ఉమా మహేశ్వరరావు, సెక్రటరీ, వేణుగోపాల్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ దారా యుగంధర్, లయన్స్ క్లబ్ ట్రెజరర్ పసుమర్తి ముక్తేశ్వరరావు, సీనియర్ సభ్యులు కక్కిరాల రమేష్, కక్కిరాల వెంకటేశ్వరరావు, సీనియర్ అడ్వకేట్ ఆడమ్స్, ధారా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాన్ని సందర్శించిన దమ్మపేట కోర్టు సివిల్ జడ్జి

**అశ్వారావుపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త:**
దమ్మపేట మండల న్యాయ సేవా అధికార కమిటీ చైర్మన్ డాక్టర్ బొమ్మటి భవాని బుధవారం అశ్వారావుపేటలో గల అమ్మసేవా సదనం వ ద్ధాశ్రమాన్ని అధికారికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం లోని వృద్ధుల పరిస్థితులను పరిశీలించి, వారికి అవసరమైన మౌలిక వసతు లు, పెన్షన్లు, వికలాంగుల సదరం ధృవీకరణ పత్రాల అంశాలను సంబ



ంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అలాగే అశ్వారావుపేట ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో 50 కేజీల బియ్యాన్ని వృద్ధాశ్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి గోంది మురళీ మోహన్, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సూపరింటెండెంట్ సిద్ధార్థ్, కోర్టు సిబ్బంది రాజ్ కుమార్, కోర్టు పోలీసు సిబ్బంది రాంబాబు, ప్రశాంత్, సంతోష్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ ను కలిసిన కామేపల్లి కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**
ఖమ్మం సుడా చైర్మన్ గా నియమితులైన మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ ను కామేపల్లి కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.సుడా చైర్మన్ గానియమితులు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,జిల్లా పార్టీ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, పుచ్చకాయల వీరభద్రం,గుజ్జర్లపూడి రాంబాబు,మేకల మల్లి బాబు యాదవ్,ధనియాకుల హనుమంతరావు, ఏపూరి మల్లి కార్జున్,అరెం రవి తదితరులు పాల్గొన్నారు.






# హామీల అమలులో ఎమ్మెల్యే జారె విఫలం

## దమ్మపేట పంచాయతీకి రూ.కోటి హామీ నెరవేరేది ఎప్పుడు.?

**దమ్మపేట, మే 6 ప్రభాతవార్త:**
దమ్మపేట గ్రామ పంచాయతి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పూర్తిగా విఫలమయ్యారు. దమ్మపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే గెలిచిన వెంటనే కోటి రూపాయల నిధులను దమ్మపేట



పంచాయతి పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన స్వంత మండల హెడ్ కోర్టర్ అయిన దమ్మపేటకు ఇస్తాను అని చెప్పి, ఇప్పటికి పంచాయతి పాలకవర్గం ఏర్పడి ఐదు నెలలు అయితున్నప్పటికి నిధులు మంజూరు చేసిందేమీ లేకపోయారు. పంచాయతి సిబ్బంది సిమెంట్ రోడ్ల కొలతలు తీసుకున్నారు, రోడ్లు వేయడం మర్చారు కేవలం ఆగిపోయిన ఎస్.సి కార్పొరేషన్ నిధులతో వేసిన రోడ్లు మినహా కొత్తగా వేసిన రోడ్లు ఏమిలేవు, అసెంబ్లీ ఎలక్షన్లలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయడం లేదనివి మర్శించారు. తులం బంగారం, మహిళలకు రూ.2500, ఉద్యోగాలు ఇలా అన్నీ చేయలేక చేతులెత్తేశారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, మోసపూరిత హామీలను ప్రజలు గమనించి గద్దె దింపుతారని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# యూరియా వినియోగాన్ని ,సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

**దమ్మపేట, రూరల్ మే 6 ప్రభాతవార్త :**
యూరియా వినియోగాన్ని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమంలో బి. అంజమ్మ ,డాక్టర్ శ్రీనివాస్ రావు అన్నారు. మండల పరిధిలోని పట్వారి గూడెం రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల శిక్షణా కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, భూ సారాన్ని పెంచుకోవాలన్నారు.అవసరం మేరకే రసాయనాలు వాడాలన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని పెంచుతూ నీటి ఆదా చేపట్టాలని రైతులకు సూచించారు. పంట మార్పిడి పద్ధతులను చేపట్టి సుస్థిరా ఆదాయాన్ని పొందాలని, మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే సాగు చేయాలని సూచించారు. వ్యవసాయంలో రైతులు యాంత్రికరణ వైపు మల్లాలని, ఆయిల్ ఫామ్ సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి దిగుబడి సాధించాలని కోరారు. కార్యక్రమం అనంతరం ప్రసాదరావు 12 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలో క్షేత్ర ప్రదర్శన చేసి పోషక ,తెగుళ్ల గురించి పలు సూచనలను రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమంలో పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు, ఉప సర్పంచ్ బోల్లి కొండ నాగేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి డి.కేశ్వరరావు, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, జగ్గారం సర్పంచ్ వంక జానకిరామ్, రైతులు సూరిబాబు రామకృష్ణ కృష్ణారావు, వెంకట్రావు, వసంతరావు, వెంకటేశ్వరరావు, నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలి

## పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి

## వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి మే 6 (ప్రభాతవార్త)**

రైతులు ప్రధానంగా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని ఆర్థికంగా రైతులు బలోపేతం కావాలంటే పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదిక వద్ద విశాల సహకార పరపతి సంఘం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధాలు సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి మండలంలో5246 రైతులకు 46 కోట్ల 75 లక్షల రూపాయల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని అధికారులను సూచించారు. ఈ నెల 10వ తేదీ లోపు మొక్కజొన్న రైతులకు సంబంధించిన కొనుగోలు పూర్తి చేయాలని సంబంధిత వ్యవసాయ సొసైటీ సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మీదనే ఆయా శాఖల పురోగతి కనబడుతుందన్నారు .వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి సాంప్రదాయక పంటలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభదాయకమైన పంటలపై రైతులకు మార్గనిర్దేశం చేయబడింది. ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం సాధ్యమవుతుందని, అంతర పంటల ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని అధికారులు వివరించారు. ఖమ్మం జిల్లాలోని వాతావరణం మరియు నేల పరిస్థితులు ఆయిల్ పామ్‌అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున ఈ పంటలను సాగు చేసి లాభాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయం మరియు మార్కెటింగ్ మద్దతును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఎంపీడీవో శ్రీనివాసరావు ఏడిఏ కరుణశ్రీ మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ సీఈఓ హనుమంతరావు దిశా కమిటీ మెంబర్ హేమలత బాలాజీ. ఆ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ ఎస్బిఐ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య డేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వైరా లో రైతు వారోత్సవం

## వ్యవసాయ శాఖ మార్కెటింగ్ మరియు సొసైటీ బ్యాంకింగ్ ద్వారా రైతు అవగాహన సదస్సు

**వైరా టౌన్ మే 6 (ప్రభాతవార్త)**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా మండలంలో వ్యవసాయ శాఖ మార్కెటింగ్ మరియు బ్యాంకింగ్ వారి ఆధ్వర్యంలో వైరా మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన రైతు అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. రైతులకు ఆదాయ వృద్ధి అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ సదస్సులో ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు మార్కెట్ ద్వారా రైతులకు అందజేసిన సదుపాయలు ఉపయోగాలు గురించి తెలియజేయడం జరిగింది. అదే విధంగా సొసైటీ మరియు బ్యాంకు లు ద్వారా రైతుల కు అందజేసిన దీర్ఘకాలిక, స్వల్ప కాళిక రుణాల గురించి రుణమాఫీ ద్వారా రైతు లకు చేకూరిన లబ్ది దారుల వివరాలు గురించి ఈకార్యక్రమంలో తెలిజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్ కాపా మురళి కృష్ణ , ఎంపీడీఓ సక్రియ నాయక్, మండల వ్యవసాయ అధికారి మయానా. మంజు ఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి మేడ రాజేష్, సొసైటీ సీఈఓ రామకృష్ణ, మార్కెటింగ్ సెక్రటరీ మరియు అధికారులు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, మార్కెటింగ్ డైరెక్టర్ లు మరియు వారి సిబ్బంది గ్రామ సర్పంచులు పాల్గొని రైతులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు.



# ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం.

## కె వేణుగోపాలచార్యులు.

**కారేపల్లి, మే 6 ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి, టెంటు సామాను సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు సంబంధించి మే 8 తేదీ శుక్రవారం నాడు ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో బుధవారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు 01062026 తేదీ నుంచి31052027వరకు ఒక సంవత్సరం పాటు లీజునకు, షాపుల లీజు 01052026 తేదీ 30042027 వరకు ఒక సంవత్సరం వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల 8 తారీకు శుక్రవారం మధ్యాహ్నం 200 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు. ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. షాపు నెం.1,2,3,4,5,6 మరియు 7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలంపాట ద్వారా ఇస్తారన్నారు. పై షాపులకు లైసెన్స్ కాలపరిమిది 12 నెలలు మాత్రమే. ఉంటుందని తెలిపారు. షాపు కిరాయి 12 నెలలకు అయ్యే మొత్తం సొమ్ములో డిపాజిట్ నగదు పోను మిగిలిన నగదు వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి హెచ్చు పాటాదారుడు అప్పటివరకు కట్టిన పైకం దేవస్థానం నిధులకు జమకట్టి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు. హెచ్చు పాట దారులు తమ సొంత ఖర్చులతో రూ॥100/ నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెనని అన్నారు. పాట పాడదలుచుకున్నవారు దేవాదాయ శాఖ నియమనిబంధనలకు లోబడి పాడుకోవాలని, పాటలో పాల్గొనే వారు ఏదైనా ప్రభుత్వం వారు మంజూరు చేసిన గుర్తింపు ధ్రువీకరణ కార్డును వెంట తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బుధ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం కు శాలువా కప్పి సత్కరించారు. కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు వచ్చి ఏఐసీసీ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందినందుకు సీఎం ను గోపాల్ రెడ్డి అభినందించారు. రైతు వారోత్సవాల ప్రగతిని వివరించారు.






# ఘనంగా శ్రీ శిరిడి సాయి మందిరం 31 వార్షికోత్సవం

## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ భారీగా తరలివచ్చిన భక్తులు

**వైరా టౌన్ మే 6 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని శిరిడి సాయి మందిరం సాయి నగర్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సాయి మందిరం 31 వ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పాల్గొన్నారు,



ఈ సందర్భంగా మందిర కమిటీ వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా షిరిడి సాయి మందిరం వార్షికోత్సవం కన్నుల పండగ జరుగుతూ వస్తూ ఉంది. గత 31 సంవత్సరాలుగా షిరిడి సాయి మందిరం వార్షికోత్సవ కార్యక్రమానికి వైరా కూరగాయల మార్కెట్ నిర్వాహకులు, వ్యాపార కిరాణా షాపులు ప్రతి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అవుతూ వస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోసు, మాదినేని దుర్గాప్రసాద్, నల్లమోతు వెంకటయ్య , మిద్దె చిన్న సుబ్బారావు, తల్లపు రెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో శాశ్వత సాగునీటి పరిష్కారం కొరకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుకుంటున్నట్లు మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, తోటకూరి శివయ్య, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీ రభద్రం, మాజీ పీఎస్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి, మాజీ ఎంపీటీసీ జి.గబ్రు నాయక్ తదితరులు హైదరాబాద్ లో తుమ్మల నివాసంలో స్వయంగా మంత్రిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి బలాన్ని ఇచ్చే బుగ్గవాగు ఎడమ వరద కాలువ పనులు సవరించిన అంచనాలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలియజేయు టకు, కామేపల్లి మండలంలోని 25 కుంటలకు 2019 ఎకరాల ఆయకట్టు కు 24 గ్రామాలకు పూర్తిస్థాయిలో సాగునీటి సమస్యకు పరిష్కారం, అదే విధంగా రఘునాథపాలెం మండలంలో మొత్తం 13 గ్రామాలకు 31 చెరువులు బుగ్గవాగు ద్వారా నిండే అవకాశం ఉందని, దాని ద్వారా సాగునీటి రంగానికి శాశ్వత పరిష్కారం చూపిన తుమ్మల కృషి, పట్టుదలకు కామేపల్లి మండల ప్రజలు వారి మేలును ఎప్పటికీ మరచిపోరని, అంతేకాకుండా గతంలో కూడా కామేపల్లి మండలంలో అనేక రోడ్ల తో పాటు, ఇల్లందు నియోజకవర్గంలో అ ద్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని చూసి, నక్సలిజం ప్రాబల్య ప్రాంతాలలో, ఎవరు చేరుకోలేని ప్రాంతాలలో కూడా ధైర్యంగా ప్రాణాలకు తెగించి పర్యటించి రోడ్లు వే యించిన ఘనత వారికే దక్కిందని వారు తెలిపారు.



# సొసైటీలలో కొలువుదీరిన పాలకవర్గం..

## - హైకోర్టు.. ప్రభుత్వ ఆదేశాలతో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్లు...

**సత్తుపల్లి మే 6 ప్రభాతవార్త :**

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పిఎసిఎస్)లో పాలకవర్గం పదవీకాలం పూర్తి అవటంతో గత ఐదు నెలలుగా స్పెషలాఫీసర్ల పాలల్లో ఉన్న సొసైటీలకు హైకోర్టు పాత చైర్మన్ లకే అవకాశం ఇవ్వాలని తీర్పు ఇవ్వటంతో, రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పాతవారికి ఆదేశాలు ఇవ్వటం తో బుధవారం సొసైటీలలో పాలకవర్గం కొలువుదీరింది. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి సహకార సంఘాలకు సొసైటీ చైర్మన్ లను ఎన్నిక లేకుండా నామినేట్ ద్వారా నియమించాలని ఆలోచనలో ఉండటంతో ఆ దిశగా అధికార పార్టీలోని నాయకులు ఆ పదవుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో హైకోర్టు పాత చైర్మన్ లకే ఇవ్వాలని తీర్పు ఇవ్వటంతో ఈ పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకులకు అడియాసలు అయ్యాయి.

## - నియోజకవర్గంలో 26 సొసైటీలు కొలువుదీరాయి...

సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 26 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కొనసాగుతున్నాయి. ఈ సంఘాల్లో చైర్మన్ ల పాలకవర్గం పదవీకాలం ముగియటంతో గత ఏడాది డిసెంబర్ 19 నుంచి ప్రభుత్వం సొసైటీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ఐదు నెలలుగా ఈ సొసైటీలో అధికారులు పాలన కొనసాగుతూ ఉండగా హైకోర్టు పాత చైర్మన్ లనే కొనసాగమని తీర్పు ఇవ్వటంతో, రాష్ట్ర ప్రభుత్వం పాత చైర్మన్లు తిరిగి నియమిస్తూ ఆదేశాలు ఇవ్వటంతో సహకార సంఘాల్లో బుధవారం పాత చైర్మన్ ల పాలకవర్గం కొలువుదిరింది. సత్తుపల్లి నియోజకవర్గంలో 26 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. సత్తుపల్లి మండలంలో ఆరు సహకార సంఘాలు, పెనుబల్లి మండలంలో ఐదు సహకార సంఘాలు,



ఏంసూరు మండలంలో ఏడు సహకార సంఘాలు, కల్లూరు మండలంలో నాలుగు సహకార సంఘాలు, తల్లాడ మండలంలో నాలుగు సహకార సంఘాలు, చొప్పున ఉన్నాయి. ఈ సహకార సంఘాల్లో రైతులు దాదాపు లక్ష మందికి పైగా సభ్యులు కలిగి ఉండగా, సొసైటీల ద్వారా దాదాపు 100 కోట్ల పైగా రైతులకు లావాదేవీలు కొనసాగుతున్నాయి.

## - బాధ్యతలు స్వీకరించిన చైర్మన్లు....

రాష్ట్ర హైకోర్టు తీర్పు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాత సొసైటీ చైర్మన్లు, ఉపాధ్యక్షులు, సొసైటీ మెంబర్లు బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వులు రావడంతో బుధవారం సత్తుపల్లి మండలంలో కిష్టారం సొసైటీ మినహా 5 సొసైటీలలో చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. సత్తుపల్లి సొసైటీ చైర్మన్ గా చల్లగుండ్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా గాదె చెన్నారావు, లతోపాటు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. అలాగే కాకర్లపల్లి సొసైటీ తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, పాలకవర్గం, గంగారం సొసైటీ చైర్మన్గా మందపాటి వెంకటరెడ్డి, పాలకవర్గం, తుంబూరు సొసైటీ చైర్మన్గా సిహెచ్ కృష్ణమూర్తి, పాలకవర్గం, రేజర్ల సొసైటీ చైర్మన్గా బి నరసింహారెడ్డి, పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. కిష్టారం సొసైటీ చైర్మన్గా ఉన్న తాటి ఈశ్వరి ఇటీవల జరిగిన పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచిగా తాటి ఈశ్వరి ఎన్నిక కావడంతో ఆ పోస్టు కాళీ ఏర్పడింది.




# సమ్మెను విరమించిన కల్లూరు మున్సిపల్ కార్మికులు

**కల్లూరు, మే 06, ప్రభాతవార్త:**



తమ తొమ్మిది నెలల జీతాలు విడుదల చేయాలని ఈనెల రెండవ తేదీ నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న కల్లూరు మున్సిపల్ కార్మికులు చైర్మన్, కమిషనర్ హామీతో బుధవారం సమ్మె విరమించారు. చైర్మన్, కమిషనర్, మేనేజర్, కొంతమంది కౌన్సిలర్లతో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తోలుత మాట్లాడుతూ కార్మికులు వారి ఇబ్బందుల గురించి, కడుపు ఆకలి గురించి సమ్మె చేశారే తప్ప ఏ రాజకీయ దురుద్దేశంతో చేయలేదన్నారు. కమిషనర్, చైర్మన్ల సమక్షంలో జరిగిన చర్చల్లో భాగంగా రెండు రోజుల్లో రెండు నెలల వేతనాలను చెల్లించడంతోపాటు మరో నెల రోజుల్లో పెండింగ్ వేతనాల మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చారని వారు తెలియజేశారు. జీతాలతో పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలతో పాటు మూడు జతల యూనిఫాం, చెప్పులు, ఇతర అవసరాలను తీర్చాల్సిన బాధ్యత చైర్మన్, కమీషనర్లపై ఉందని అన్న ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## - నెల రోజుల్లో పూర్తి వేతనాలు చెల్లిస్తాం...

## - చైర్మన్, కమిషనర్ హామీ...

రెండు రోజుల్లో రెండు నెలల వేతనాలతో పాటు నెల రోజుల్లో పెండింగ్ లో ఉన్న పూర్తి వేతనాలను చెల్లించటానికి సన్నాహాలు చేసినట్లు చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కమిషనర్ రాజశేఖర్ లు కార్మికులకు హామీ ఇచ్చారు . సమ్మె శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా కార్మిక నాయకులు తెలియజేసిన మూడు జతల యూనిఫామ్, చెప్పులు, నాలుగు రోజుల వేతనంతో పాటు మిగిలిన అన్ని బకాయిలను చెల్లిస్తామని వారు హామీ ఇచ్చారు.

## - నెల రోజుల్లో చెల్లించకపోతే మరలాసమ్మె చేస్తాం..
## - ఏఐటియుసి నాయకులు

నెల రోజుల్లో పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లిస్తామని కమిషనర్, మున్సిపల్ చైర్మన్ లు సంయుక్తంగా ఇచ్చిన హామీ మేరకు ఈరోజు సమ్మె విరమిస్తున్నామని మరో నెల రోజుల్లో మాకు ఇచ్చిన హామీ నెరవేర్చని యెడల మరలా నిరవధిక సమ్మెను చేస్తామని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కల్లూరు మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు తడికమల్ల యోబు కుమార్, మేనేజర్ నందు శెట్టి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు , దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, గుండ్ల పుల్లారావు, యూనియన్ నాయకులు, ఉపాధ్యక్షులు చింతపల్లి శ్రీను, గొల్లమందల యశోద, కే అంజలి, సహాయ కార్యదర్శులు మణిరాజ్, చిన్న, సుధాకర్, కోశాధికారి కంభంపాటి ప్రకాష్, కట్ట నరసింహారావు, బాబుగౌడ్, ప్రవీణ్, రాంబాబు, లక్షి ్మ , జగతి, కే మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి...

## - వార్డుల్లో ట్యాంకులను పరిశీలించిన చైర్ పర్సన్, కమిషనర్‌లు...

**సత్తుపల్లి మే 6 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపాలిటీలోని వార్డుల్లో ప్రజలువేసవికాలం సీజన్లో త్రాగునీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తగా నీటి సరఫరాపై మున్సిపల్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, కమిషనర్ కే నరసింహం ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఈసారి వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకి తీవ్ర రూపం కొనసాగుతుండటంతో పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సంబంధిత వాటర్స్ వర్కర్స్ తో సమావేశంనిర్వహించారు. వేసవికాలం పూర్తి అయ్యేంతవరకు సిబ్బంది ఎవరు కూడాఅత్యవసరమైతే తప్ప సెలవులు పెట్టటానికి వీల్లేదని ప్రజలకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని చైర్పర్సన్, కమిషనర్, సిబ్బందిని కోరారు. మున్సిపాలిటీలోని చిన్న పెద్ద ట్యాంకులు మొత్తం 11 ఉండగా వీటి ద్వారా పట్టణ ప్రాంత



ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మున్సిపాలిటీ కల్పిస్తుంది. ట్యాంకులనుంచి వీధుల్లో ఇంటింటికి పైపులు ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరు ఎక్కడ కూడా పైపుల నుంచి లీకులు కాకుండా ట్యాంకులనుంచి లీకులు కాకుండా ముందు జాగ్రత్తగాచర్యలుతీసుకోవాలని చైర్ పర్సన్ రెహనా కమలపాషా, కమిషనర్ కే నరసింహం వాటర్ వర్కర్స్ సిబ్బందికి సూచించారు. పట్టణంలోని త్రాగునీటి ట్యాంకులను బుధవారం స్వయంగా ఎక్కడెక్కడలీకులుఅవుతున్నాయో పరిశీలించి నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు వాటర్ వర్కర్స్ ను ఆదేశించారు. మంచి నీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు సిబ్బంది పరిశీలించి శుభ్రంగా ఉంచాలని వారు సిబ్బందికి సూచించారు. మున్సిపాలిటీలోని ఏం సూర్ రోడ్లో రైతు బజార్ దగ్గర చిరు వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకుని జీవిస్తుండగా, అక్కడ ఎండిపోయిన పెద్ద చెట్టు ఏ సమయంలోనైనా గాలి దుమ్ములకు విరిగి మీద పడే ప్రమాదం ఉందని వారు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లడంతో వారి సూచన మేరకు మున్సిపల్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాష, కమిషనర్ కే నరసింహం, బుధవారం చెట్టుని తొలగించడం జరిగింది. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మున్సిపల్ ఏఈ సురేష్, వాటర్ వర్కర్స్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి, మే 06, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండలం నీలాద్రిక్షేత్రంలో వెలసిన శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ పుణ్య కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజైన బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, ప్రతిష్టాపన ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నీలాద్రి ఆలయ చైర్మన్ చిన్న నరసింహారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నీలాద్రి ఆలయ డైరెక్టర్లు మరియు కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# కల్లూరు బస్టాండ్‌లో ఉచితంగా మజ్జిగ పంపిణీ

**కల్లూరు, మే 06, ప్రభాతవార్త:** కల్లూరు ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ సతీమణి రుక్మిత రమేష్ పుట్టినరోజు సందర్భంగా వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు బుధవారం కల్లూరు బస్టాండ్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఉచిత మజ్జిగ పంపిణీ దాత డాక్టర్ రమేష్ దంపతులకు టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫున, కల్లూరు ప్రజల తరఫున ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న రుక్మిత రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు.

### పదో తరగతి ఫలితాల్లో స్ఫూర్తిగా నిలిచిన...
## గుమ్మా స్ఫూర్తికి పలువురు సినీ ప్రముఖుల అభినందనలు

తల్లాడ, మే 06, (ప్రభాతవార్త)



పదో తరగతి పరీక్షల్లో 582 మార్కులతో మండలంలోనే స్ఫూర్తిగా నిలిచిన గుమ్మా స్ఫూర్తిని పలువురు సీనియర్ నాయకులు అభినందించారు. మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన గుమ్మా స్ఫూర్తి పదో తరగతి ఫలితాల్లో మండలంలో ద్వితీయ స్థానంలో నిలవడంతో స్ఫూర్తి తండ్రి నరేష్ దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని అవార్డు కార్యక్రమానికి హాజరు కాగా దర్శకులు బోయపాటి శ్రీను, తమ్మారెడ్డి భరద్వాజ, యం. మురళీమోహన్, సుమన్, సినీ హీరోయిన్, దర్శకులు రేలంగి నరసింహారావు, తుమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు స్ఫూర్తిని అభినందించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లను సన్మానించిన అధికారులు

తల్లాడ, మే 06, (ప్రభాతవార్త)



ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కృషి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను మండల పరిషత్ అధికారులు సన్మానించారు. స్థానిక రైతు వేదికలో జరిగిన ఉపాధి హామీ పథకం సమీక్షా సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కందాల రవి, పైళ్ళ పుల్లయ్య, అఫ్జల్‌బిని మండల స్పెషలాఫీసర్ శివ ప్రసాద్, ఎంపిడిఒ శ్రీధర్‌రాజు, ఎంపిఒ జివిఎస్ నారాయణ, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఏపిఒ కోటయ్య అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే గంగదేవిపాడు రాక

తల్లాడ, మే 06, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గంగదేవిపాడు సొసైటీ కార్యాలయం నందు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మంజూరు చేసిన వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పంపిణీ చేయనున్నారని ఏఓ ఎండి. తాజుద్దీన్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుందని తెలిపారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం

### ఎస్సీ కాలనీలో మారుమోగిన అమ్మవారి నామస్మరణ

### భక్తులకు మహా అన్నదానం

కామేపల్లి, మే 6 (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎస్సీ కాలనీలో శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవ కమిటీ నేతృత్వంలో బుధవారం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవం గా భక్తిశ్రద్ధలతో జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను పురస్కరించుకొని గత మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో అవధానులు మహంకాళి రాజశేఖర్ శర్మ నేతృత్వంలోని ఆరుగురు పురోహితులచే పుణ్యాహవాచనము, రక్షాబంధనం, దీక్ష ధారణ, మంటపారాధన, మంత్రపుష్పం, విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, మూలమంత్ర హోమం, రత్న న్యాసభీ బీజాన్యాస ధాతున్యాస, యంత్ర ప్రతిష్ట, అమ్మవారికి పంచ అమృత అభి షేకాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి నామ స్మరణ మధ్య విగ్రహ ప్రతిష్ట కన్నుల పండుగ వైభవంగా జరిగింది. అనంతరం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో బంధు వులు, మిత్రులు దూర ప్రాంతాల నుంచి అనేక మంది తరలి రావడంతో కాలనీ అంతా పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ప్రముఖులు మహంకాళి రామనర్సయ్య, అంతోటి అచ్చయ్య, అజ్మీర అర్జున నాయక్, భూక్య సీతారాములు, అజ్మీర పాప్యా నాయక్, బండి నరసింహారావు, శ్రీ సీతారామ క ళ్యాణ ఉత్సవ కమిటీ సభ్యులు కన్నమాల చెన్నయ్య, కన్నమాల వెంకటేశ్వర్లు, కామ వెంకటేశ్వర్లు, మంద మధు, కన్నమాల ము త్తయ్య, మేదర భిక్షం, కామ కళ్యాణ్, కన్నమాల వెంకటి, రాంబాబు, గణేష్, రాజు పాల్గొన్నారు.






## ప్రాణాలతో చెలగాటం:

### రైతు నెత్తిన వేలాడుతున్న కరెంట్ తీగలు ప్రాణం అరచేతిలో పెట్టుకుని వ్యవసాయం

తిరుమలాయపాలెం, మే 06(ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామ శివారులో సర్వే నంబర్ 315, 316 పొలాల వద్ద రైతులు ప్రాణం అరచేతిలో పెట్టుకుని



వ్యవసాయం చేస్తున్నారు. పొలం పనుల కోసం ట్రాక్టర్ నడుపుతుండగా, తలకు అతి దగ్గరగా ప్రమాదకర స్థాయిలో విద్యుత్ తీగలు వేలాడు తున్నాయి. స్థానిక రైతు ఒకరు ఖరీఫ్ సాగు కోసం దమ్ము చేస్తుండగా ఈ ప్రమాదకర దృశ్యం కెమెరాకు చిక్కింది. ట్రాక్టర్ సైలెన్సర్ పైపునకు కొన్ని అంగుళాల ఎత్తులోనే విద్యుత్ తీగలు కనిపిస్తున్నాయి. ఒక్క పొరపాటు జరిగినా, ట్రాక్టర్ కుదుపునకు గురైనా పెను ప్రమాదం తప్పదు.

**..మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం:..**

"సర్వే నం. 315, 316 వద్ద ఈ తీగలు ఇలా కిందికి వేలాడుతు న్నాయని, ఎత్తు పెంచాలని విద్యుత్ అధికారులకు చాలాసార్లు మొరపెట్టు కున్నాం. అర్జీలు ఇచ్చాం. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు" అని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాణం పోతే కానీ అధికారులకు తెలివి రాదా? పంట పండించే మేము ప్రతిరోజూ భయంభయంగా పొలానికి వెళ్లాల్సి వస్తోంది" అని వాపోయారు.

వర్షాకాలం సమీపిస్తుండటంతో తేమకు తీగలు తెగిపడే ప్రమాదం, షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉందని రైతులు భయపడుతున్నారు. విద్యుత్ శాఖ నిర్ల క్ష్యం కారణంగా ఏదైనా ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు.

**..అధికారుల స్పందన:..**

ఈ విషయమై సంబంధిత ఏఈ, డీఈలను వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సర్వే నం. 315, 316 వద్ద ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి రైతులకు భరోసా కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జూపెడ జులిగి వైన్స్‌లో నిబంధనల ఉల్లంఘన:

### రెండు కౌంటర్లు, అదనపు వసూళ్లపై ఆరోపణలు; రోజూ గొడవలు

తిరుమలాయపాలెం, మే 06(ప్రభాత వార్త)

మండలంలోని జూపెడ గ్రామంలోని జులిగి వైన్స్ షాపులో నిబంధనలకు విరుద్ధంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు జరుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరవాలి. కానీ ఈ షాపును ఉదయం 11 గంటలకు తెరిచి, సాయంత్రం 8 గంటలకే మూసివేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా ఒక కౌంటర్‌లో ఎంఆర్‌పీకి మద్యం విక్రయిస్తున్నా, అక్కడ ప్రముఖ కంపెనీల బ్రాండ్లు ఉంచడం లేదని వినియోగదారులు పేర్కొన్నారు. రెండో కౌంటర్‌ను బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసేందుకు వినియోగిస్తున్నారని, ఆ కౌంటర్‌లో అన్ని బ్రాండ్ల మద్యం లభిస్తున్నా ఎంఆర్‌పీ కన్నా 20 నుంచి 40 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. "అడిగిన మద్యం ఇవ్వకపోవడంతో వినియోగదారులకు, షాపు సిబ్బందికి మధ్య రోజూ గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ వ్యవహారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసుల దాకా వెళ్లిందని వినికిడి. షాపు వద్ద వినియోగదారులకు కూర్చునేందుకు కుర్చీలు, మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు వాపోతున్నారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో మండలంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, దీనికి ఈ వైన్ షాపు నుంచే సరఫరా జరుగుతోందనే అనుమానాలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారిని వివరణ కోరగా "జూపెడలోని జులిగి వైన్స్‌ను నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నారు. రెండు కౌంటర్లు, అదనపు వసూళ్లు, గొడవలు, బెల్ట్ షాపులకు సరఫరా అనేవి అవాస్తవం. మా సిబ్బంది తరచూ తనిఖీలు చేస్తున్నారు. ఒకవేళ అక్రమాలు జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.







## రైతులకు రుణాలు, సబ్సిడీలపై అవగాహన సదస్సు

తిరుమలాయపాలెం, మే 06(ప్రభాత వార్త)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెం రైతు వేదికలో మూడో రోజు కార్యక్రమం నిర్వహిం చారు. బ్యాంకింగ్, సహకార సంఘాలు, మార్కెటింగ్ సదుపాయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ



అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామిరెడ్డి, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ శ్రీలత పాల్గొన్నారు. రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలు పొందే విధానం, అర్హత ప్రమాణాలను వారు వివరించారు.

..సహకార సంఘాల ఏఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ,..

"సహకార సంఘాల ద్వారా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను సబ్సిడీ ధరలకు పొందవచ్చు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా కంపెనీ ధరలకే ఎరువులు, విత్తనాలు అందుతాయి. రైతులు తక్కువ వడ్డీకే పంట రుణాలు తీసుకొని వ్యవసాయ పెట్టుబడికి వినియోగించుకోవాలి" అని సూచించారు.

..డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ,..

"రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ లభిస్తుంది. తక్కువ వడ్డీకే రుణాలు పొందేందుకు రైతు సోదరులు గడువులోగా రుణాలు చెల్లించాలి" అని కోరారు.

..ఎంఏఓ నారెడ్డి సీతారామరెడ్డి మాట్లాడుతూ,..

కనీస మద్దతు ధర ప్రమాణాలను, ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, రైతు సోదరీమణులు పాల్గొన్నారు.

## జూపెడలో నూతన బోరు మోటార్ ఏర్పాటు

తిరుమలాయపాలెం, మే 06(ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని బోరుబావి మోటార్ తరచూ కాలిపోతుండటంతో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సర్పంచ్ నరేందర్ రెడ్డి నూతన బోరు మోటార్, ప్యానెల్ బోర్డును కొనుగోలు చేసి ఏర్పాటు చేశారు.

గురువారం సర్పంచ్ నరేందర్ రెడ్డి నూతన మోటార్‌ను బోరుబావిలో అమర్చారు. కొత్త మోటార్ ఏర్పాటుతో వేసవిలో గ్రామానికి తాగునీటి ఎద్దడి ఉండదని, ప్రజలకు నిరంతర నీటి సరఫరా జరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలి**

**వానాకాలం ఎరువులు, విత్తనాలు సన్నద్ధతపై టాస్క్ ఫోర్స్ సమావేశం**

**పాల్గొన్న కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం, మే 6 ప్రభాతవార్త: ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతుల వారోత్సవంలో భాగంగా విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన, వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఎరువుల సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులు, విత్తనాలు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 6,59,743 ఎకరాల్లో సాగు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో సుమారు 2.25 లక్షల ఎకరాల్లో పత్తి, 1 లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, 1.75 లక్షల ఎకరాల్లో వరి పంటలు సాగు అవుతున్నాయని వివరించారు. గత సంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదే స్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. రైతుల నమ్మకాన్ని నిల బెట్టే విధంగా ప్రతి డీలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గుర్తింపు పొందిన సంస్థల నుంచే విత్తనాలు, ఎరువులను సేకరించి ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు పారదర్శకంగా విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని పేర్కొంటూ జిల్లా, మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... విత్తనాలు, ఎరువుల సరఫరా ఎంతో సున్నితమైన అంశమని, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుండి రైతులు ఇక్కడికి వచ్చి ఎరువులు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ ధరకు లభిస్తాయని భావించి నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఉండవచ్చని, అలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. గత సంవత్సరంలో జిల్లాలో ఐదు నకిలీ విత్తనాల కేసులు నమోదయ్యాయని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఎరువుల వినియోగం, నిల్వ, నాణ్యత ప్రమాణాలు, స్టాక్ నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు విధానాలపై డీలర్లకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు ఎరువుల డీలర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం

**జిల్లా టాపర్లను అభినందించిన డిఈఓ నాగలక్ష్మి**

లక్ష్మీదేవిపల్లి, మే 6 ప్రభాతవార్త: ఇటీవల విడుదలైన తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అద్భుత ప్రతిభ కనబరిచిన త్రివేణి పాఠశాల విద్యార్థులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. నాగలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని బి. అక్షయ శివాని 592 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా, పి. అక్షయ్ మరియు కె. వర్షిత 586 మార్కులతో జిల్లా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాన్ని డీఈఓ సాదరంగా ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా డీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ.. కఠోర శ్రమ, క్రమశిక్షణతో చదివి జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి కొత్తగూడెం కీర్తిని చాటిన విద్యార్థులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివేణి విద్యాసంస్థల విద్యా ప్రమాణాలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణికృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు జి. జగదీష్, జి. వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ కె. మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, మరియు స్కూల్ ఇంచార్జ్ లు శ్రీకాంత్, హనుమంతరావు పాల్గొన్నారు. విద్యార్థుల అద్భుత విజయానికి వారు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ పోటీల్లో సింగరేణి విజయకేతనం

**భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి జాంబియాలో జరిగిన పోటీలలో ప్రతిభ చాటిన రెస్క్యూ బృందం**

**అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

**రెండు దశాబ్దాల తరువాత అంతర్జాతీయ స్థాయిలో సింగరేణికి బహుమతి**




కొత్తగూడెం, మే 6 ప్రభాతవార్త: ఇటీవల జాంబియా దేశంలో జరిగిన అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి జట్టు తన ప్రతిభను చాటి భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించి విజయకేతనం ఎగుర వేసింది. ప్రపంచంలోని పలు దేశాల రెస్క్యూ జట్లు పాల్గొన్న ఈ పోటీలో భారత్ నుంచి కోల్ ఇండియాతో పాటు సింగరేణి, మరికొన్ని కంపెనీలు కూడా పాల్గొన్నాయి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంతర్జాతీయ రెస్క్యూ పోటీల్లో సింగరేణి మరోమారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటడం విశేషం. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు జాంబియా దేశంలో ఈ పోటీలు జరిగాయి. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా వాటిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నిర్వాహకులు ప్రకటించారు. భూగర్భ గనులలో ప్రమాదాల సమయంలో రెస్క్యూ బృందం సేవలపై నిర్వహించిన పోటీలో ఫైర్ ఫైటింగ్ కు 20 మార్కులు, రెస్క్యూకు 20 మార్కులు, సాంకేతిక సహాయానికి 10 మార్కులు ఉండగా సింగరేణి జట్టు అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇతర కంపెనీలు అన్నిటికన్నా మిన్నగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. భూగర్భ రెస్క్యూ పోటీ ఈ విధంగా కొనసాగింది...ముందుగా ముఫులిరా పట్టణంలోని మోపాని సెంట్రల్ ట్రైనింగ్ సెంటర్ లో 90 నిమిషాల నిడివి గల టెక్నీషియన్ టెస్టును నిర్వహించగా సింగరేణి నుంచి సాయి కృష్ణ ఈ టెస్ట్ ను 52 నిమిషాల్లో విజయవంతంగా పూర్తి చేశాడు. కార్బన్ డయాక్సైడ్ అబ్జార్బ్ క్యానిస్టర్ లో తలెత్తిన లోపాలను సవరించి తిరిగి దానిని నింపడం వంటి ప్రక్రియను వేగంగా పూర్తి చేశాడు. తర్వాత 700 మీటర్ల లోతులో భూగర్భ గనిలో ప్రమాదం బారిన పడిన ఇద్దరిని వెతకడం, రక్షించడం అనే పోటీ నిర్వహించారు. దీనిని అదే పట్టణంలో ఉన్న వెస్ట్ పోర్టల్ మైన్ లో నిర్వహించారు. దీనికి రెండు గంటల సమయాన్ని కేటాయించినప్పటికీ మన సింగరేణి జట్టు కేవలం 52 నిమిషాల్లో ఈ పోటీని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ పోటీలో ముందుగా పంపుకి ఎల్ బెండును పెట్టడం, సబ్ స్టేషన్ లో విద్యుత్తు నిలిపివేయడం, ఇవ్వబడిన మైన్ ప్లాన్ ప్రకారం తప్పిపోయిన ఇద్దరు వ్యక్తుల ఆచూకీని వేగంగా కనుగొనడం చేశారు. ఇందులో ఒక వ్యక్తి ఎల్.హెచ్.డి యంత్రం సమీపంలో స్పృహ లేకుండా పడి ఉండగా అతనికి ఊపిరి అందేలా చేసి రక్షించారు. మరొక వ్యక్తి గాయాలతో పడి ఉండగా అతన్ని పూర్తి రెస్క్యూ పద్ధతిలో 700 మీటర్ల పైన ఉన్న గని ఉపరితలానికి విజయవంతంగా తరలించారు. ఈ మొత్తం పోటీని ఇద్దరు జడ్జీల టీం పరిశీలించింది. పై విభాగాలలో సింగరేణి యువ రెస్క్యూ జట్టు ఎంతో అప్రమత్తంగా, ఉత్సాహంగా, క్రమశిక్షణతో పాల్గొని ఇచ్చిన సమయం కన్నా తక్కువ వ్యవధిలోనే పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకుంది. సింగరేణి యువ రెస్క్యూ టీంకు సింగరేణి సీఎండీ అభినందనలుఅంతర్జాతీయ స్థాయిలో సింగరేణి సంస్థ భూగర్భ గనుల రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి సాధించడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమం. దీనిపై సంస్థ చైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తన అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ పోటీల్లో పలు బహుమతులు సాధించిన కోల్ ఇండియాకు చెందిన డబ్ల్యూ.సి.ఎల్ రెస్క్యూ జట్టుకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో భారతదేశం నుండి కోల్ ఇండియా, సింగరేణితో పాటు పలు కంపెనీలు పాల్గొన్నాయి. అలాగే చైనా, కొలంబియా, జాంబియా, కెనడా, ఆస్ట్రేలియా, పోలాండ్ ఇంకా ఇతర దేశాల జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటాయి. సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీ శ్రీనివాసరెడ్డి సారథ్యంలో రామగుండం మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో సింగరేణి నుంచి ఎంపిక చేసిన జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సింగరేణి మైన్స్ రెస్క్యూ జట్టులో జి. ప్రమోద్ కుమార్, బి. నితిన్ కుమార్, ఎన్. భానుప్రసాద్, ఏ. శ్యాం కుమార్, ఆర్. శ్రీకాంత్, సి.హెచ్. సాయి కృష్ణ , ట్రాన్స్ లేటర్ గా జి. రాజేందర్ రెడ్డి ఈ పోటీలలో పాల్గొన్నారు. కాగా దేశంలోనే తొలిసారిగా ఈ పోటీలకు ఫస్ట్ ఎయిడ్ విభాగానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం కోసం సింగరేణి సంస్థలో పని చేస్తున్న డాక్టర్ రాజేశ్వర్ ను అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ నిర్వాహకులు ఆహ్వానించారు. డాక్టర్ రాజేశ్వర్ ఈ అంతర్జాతీయ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.సింగరేణి రెస్క్యూ జట్టు అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు సాధించటంపై సింగరేణి ఉద్యోగులు, అధికారులు వివిధ మాధ్యమాలలో తమ అభినందనలు తెలుపుతున్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు.

**వరి కొయ్యలకు..నిప్పు పెడితే రైతులకు నష్టం.**

**భూసారం కోల్పోయి..పంట దిగుబడి తగ్గుతుంది.**

**పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు.**

హార్వెస్టర్ మిషన్లతో వరి పంటను కోసే సమయంలో.. పైకి కోయడం ద్వారా..వరి కొయ్యలు పెద్దగా మిగిలిపోతు న్నాయి.అవసరం ఉన్న రైతులు..గడ్డిని తీసుకెళ్తున్నారు.దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయ ని.. రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు.

ఏన్కూరు,మే 06, ప్రభాతవార్త :

గతంలో వరి పంటలను కొడవళ్లతో..మొదళ్ల దాకా కోసేవారు.రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో..గడ్డిని కుప్పలు కుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు.అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చా యి.పశువుల సంఖ్య తగ్గిపోవడంతో..యంత్రాలను విరివిరిగా వినియోగిస్తున్నారు.హార్వెస్టర్ మిషన్ తో పాటు వరి పంటను కోసే సమయంలో.. పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి.అవసరం ఉన్న రైతులు గడ్డిని తీసుకువెళ్తున్నారు.దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరి కొయ్యలను త గలబెడుతున్నారు.దీనివలన అధిక నష్టాలు వచ్చే అవకాశం ఉందని..ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యలను తగల పెట్టొద్దని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు.

**కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది.**

వరి కోయ్యలను కాల్చితే నష్టమే తప్ప..ఎలాంటి ప్రయోజనం ఉండదని..వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటు న్నారు.కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో..భూసారాన్ని కోల్పోతుంది.ముఖ్యంగా నత్రజని.. ఫాస్పరస్..లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది.ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మ క్రిమిజీవులు..రైతు మిత్ర పురుగులు నశిస్తాయి.దీంతో పంట దిగుబడి సరిగా రాదు.భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.పొలాలలో తిరిగే పాములు..ఉడుములు..తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది.పొలాల గట్లు..మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది.ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలి పోయే ప్రమాదం ఉంది..

**పొలాన్ని కలియ దున్నితే కలిగే లాభాలు..**

వరి కొయ్యలను నేలలో కలియ దున్నడం..వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగబడులు ఐదు నుంచి పది శాతం వరకు అధికంగా వచ్చే అవకాశం ఉంది.దుక్కి దున్నే సమయంలో సింగల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెం డు వారాలలో..మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి.ఫలితంగా డీఏపీ వాడకం..సగం వరకు తగ్గుతుంది.సూపర్ ఫాస్పేట్ చల్లితే భూమిని చౌడు బారడం..నుంచి తప్పించడమే కాక భూమిలో..సేంద్రీయ పదార్థముల స్థా యిని పెంచుతుంది.ఇలా చేయడం వలన..నీటి నిల్వ చేసుకునే సామర్థం పెరుగుతుంది.కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది.మొక్కలకు రెండు శాతం



నత్రజని..(యూరియా)..నాలుగు శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది.నేలలో కరుగ ని మూలకాలను పంటకు అనుకూలంగా మారుతుంది.

**ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి.**

చాలా మంది రైతులు వరి నాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు..రెండోసారి దున్నుడుకు మధ్య నా లుగు నుంచి ఐదు రోజులు సమయం మాత్రమే తీసుకుంటారు.దీనివలన వరి కొయ్యలు..గడ్డి త్వరగా కుళ్లిపోవు.. ఇలాంటి సమయంలో.. పశువులను అందులో వదిలితే అటు..ఇటు తిరగడం..పొలాలలో పేడ..మూత్ర విసర్జన చే యడం ద్వారా.. త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు.. పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందు లోనే కలియ దున్ని..కనీసం 8 రోజుల సమయం తీసుకొని రెండోసారి దున్నాలి.వీలైతే మొదటిసారి రోటో వేటర్ తో దున్నితే గడ్డి..కొయ్య కాలు చిన్న..చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్ని నప్పుడు ఎలాంటి సమస్య ఉండ దు. దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ పాస్పేట్ చల్లితే వరి కొయ్యలు..గడ్డి త్వరగా కుళ్లి పోతా యి.జీలుగు..పచ్చిరొట్ట విత్తనాలు వేసి.. ఏపుగా పెరిగిన తర్వాత కలియ దున్నితే భూమి సారవంతంగా మారు తుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.వరి కొయ్యలను తగలబెడితే దిగుబడి తగ్గుతుంది.నరసింహారావు మండల వ్యవసాయ శాఖ అధికారి.ఏన్కూరు. వరి కోయ్యలను తగలబెట్టడం వలన గాలి..నేల..కలుషితం అవుతుంది.పంటలకు మేలు చేసే మిత్రపు పురుగు లు మరణిస్తాయి.దీంతో పంట దిగుబడి తగ్గుతుంది.వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువు గా మారుతుంది.ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది.మురిగిన కొయ్యలు..ఎరువుగా మారడంతో దిగుబడి పెరుగుతుంది.



# అమైటి ఇండియా షో రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజావసరాల కు అనుగుణంగా ధరలు ఉండాలి**

**ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగంవైరా ఎమ్మెల్యే**

కారేపల్లి మే 6 ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా వస్తువుల ధరలు ఉంటే ఉపయోగకరంగా ఉంటుందని ఆరోగ్య పరిరక్షణ అమైటి ఇండియా వస్తువులు ఎంతో ఉపయోగపడతాయని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఆమెటి ఇండియా ఫ్రాంచెస్ నిర్వాహకులు హనుమకొండ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ ్మ వేద ఆర్యన్ ఇవి సోలార్ అండ్ జనరల్ స్టోర్స్ ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్రాంచెజ్ వస్తువులు ప్రజల ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయి అనేది నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ప్రజా అవసరాలను గుర్తించడంతోపాటు ఆరోగ్య పరిరక్షణకై అమెటి ఇండియా చేస్తున్న కృషిని కొనియాడారు. నిత్య జీవితంలో ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడేలా స్టోర్సు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. నిర్వాహక సిబ్బంది వివిధ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు సంబంధించి తీసుకోవాల్సి న చర్యలపై తెలిపిన అంశాలు ఆకట్టుకున్నట్లు తెలిపారు.నిర్వాహకులు హనుమకొండ రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకై షో రూమ్ ని ఓపెన్ చేసామని తెలిపారు. ఎన్నో కుటుంబాలకు ఉపయోగపడుతుందని తెలుపుతూ లాభాపేక్షతో ప్రారంభించలేదని అన్నారు. స్వయంగా తనకు వెన్ను నొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో అమెటి ఇండియా సహకారంతో తీసుకున్న జాగ్రత్తలతో పూర్తిగా నయమైందని ఆ తరువాతే ప్రజలకు మేలు



చేయాలని సంకల్పంతో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువెంగళయ్య కే అభిరామ్ బంటు ఐలయ్య వి నరేష్ ఈ శేఖర్ సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు నర్సింగ్ శ్రీనివాసరావు పెదపోయిన ఉమాశంకర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్బానోత్ రామ్మూర్తి నాయక్ రావూరి శ్రీనివాసరావు ఉన్నం వీరేందర్ అడప పుల్లారావుతోటకూరి శ్రీనివాసరావు మండేపూడిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి.

**మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు.**

**మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో.**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు.**

**నర్సరీ పనుల్లో నిరక్ష్యం చేయవద్దు.**

**మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ.**

ఏన్కూరు, మే 06, ప్రభాత వార్త :

గ్రామాలలో చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాల ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ అన్నారు.మండల పరిధిలోని కోదండరాంపురం తండా..రాజ లింగాల..మేడిపల్లి..గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు గత కొన్ని రోజులు నుండి ము మ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ మూడు గ్రామాలలో పనులకు 100 మంది కూలీలు హాజరవుతున్నారు.అందు లో భాగంగానే..ఈ మూడు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద కూలీలు చేస్తున్న పనులు వద్దకు ఎంపీడీవో భా గ్యశ్రీ వెళ్లి.. పనులను ఏ విధంగా చేస్తున్నారని పరిశీలించిన అనంతరం పలు సూచనలు ఆమె చేసి చేశారు.ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని..కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఆమె ఆదేశించా రు.ఈసందర్భంగా భాగ్యశ్రీ ..కూలీల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి స్వయంగా హాజరు తీసుకున్నారు.ఉపాధి కూ లీలతో భాగ్యశ్రీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎండలకు ఉపాధి హామీ కూలీలు ఉదయం తొందరగా పనికి రావాలని..ఎండలు రోజురోజుకు పెరుగుతున్న కొద్దీ పనుల వద్ద జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవా లని ఆమె సూచించారు.వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశంలో కూలీలు సేద తీరేందుకు అవస రమైన సౌకర్యాలు కల్పించాల ని..వేసవి ఎండల బారిన పడకుండా ఉండేందుకు పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యా కెట్లను..మంచినీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలని ఈజీఎస్ సిబ్బందికి ఆమె సూచించారు.వడదెబ్బ తగల కుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను నీటిలో కలుపుకొని తాగాలని ఉపాధి కూలీలకు ఆమె సూచించారు.పని ప్రదేశాలలో కొలతల ప్రకారం పని వివరా లను పక్కాగా రికార్డు ల్లో నమోదు చేయాలన్నారు.పని ప్రదేశంలో ఏమైనా ఇబ్బందు లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని కూలీలకు ఆమె సూచించారు.మస్టర్ ప్రకారం వేతనాలు వివరాల ను..పని ప్రదేశాన్ని పరిశీలించి కొలతల ప్రకారం పనులు చేసుకుని గరిష్ట వేతనాన్ని పొందేలా.. పనుల అంచనాలపై ఎప్పటికప్పుడు మేట్లకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆమె తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి మహాత్మా గాం ధీ జాతీయ ఉపాధిహామీ పనులు కల్పించాలని ఆమె పేర్కొన్నారు.



**నర్సరీ పనులలో నిరక్ష ్యం చేయవద్దు..**

నర్సరీ పనులలో నిరక్ష ్యం చేయవద్దని..పనులు వేగవంతం చేపట్టాలని ఎంపీడీవో భాగ్యశ్రీ సూచించారు.మండల పరిధిలోని కోదండరాంపురం తండా..రాజలింగాల..గ్రామాలలోని నర్సరీలను ఆమె సందర్శించి ఎండల నుండి మొ క్కల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలుపై పలు మార్గదర్శకాలు చేశారు.నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ త్వరగా పూ ర్తిచేసి అందులో సరసమైన విత్తనాలు వేసి మొక్కలను పెంచాలని ఆమె స్నిబ్బది సూచించారు.ప్రతి బ్యాగులోమొ క్క ఉండేలా జాగ్రత్తలు పాటించాలని ఆమె అన్నారు.నర్సరీలో వాటికి ఉదయం..సాయంత్రం నీరు పట్టాలని ఆమె అన్నారు.మొక్కలకు సమయానుకూలంగా మందులు పిచికారి చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపా ధి హామీ ఏపీఓ సూరయ్య,టీఏ రాజశేఖర్,ఎఫ్ఏలు,ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు,సు రేష్,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

### ఎరువుల నియంత్రణ పాటించాలి
### సాంప్రదాయ ఎరువులతో పోలిస్తే నానో యూరియా ఎంతో లాభదాయకం
### జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య

కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:

రైతులు ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య పిలుపునిచ్చారు.కామేపల్లి మం డలం లోని రైతు వేదికలలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా రైతు వారో త్సవాలను ప్రాథమిక సహకార సంఘాలు.కోపరేటివ్ శాఖ,బ్యాంకింగ్ శాఖ సంయు క్తంగా బుధవారం ప్రత్యేక సదస్సు లు ని ర్వహించి రైతులకు పంట రుణాలను వివరించినారు.కొమ్మినేపల్లి రైతు వేదికలో ని ర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసా య శాఖ అధికారి డి.పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వ్యవసాయ పంట రుణాలు,వివిధ పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారము పంట రుణాలు ఇచ్చే అంశాలు,మొక్కజొన్న,వరి, పత్తి పం టల అవశేషాలను కాల్చి వేయకుండా ఆ అవశేషాలు భూమిలో కలిపి వేసుకోవాలని తద్వారా సూక్ష్మజీవులు అభివృద్ధి చెం ది పంటకు మేలు చేస్తాయన్నారు.పంట వ్యర్థాలను కాల్చి వేయడం వల్ల నేల ఆరో గ్యం దెబ్బతింటుందని, వాతావరణం క లుషితం అవుతుందని, ప్రకృతి వ్యవసాయం,రైతులకు పంటల వారీగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.నీ టి నిర్వహణ,పంటల మార్పిడి పచ్చి రొట్ట పంటల ప్రాధాన్యత ను కూడా వివరించ డం జరిగింది.సమయానుకూలంగా పంటల పరిశీలన చేయడం ద్వారా తెగుళ్లు, పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచిం చారు.రైతులు తమ పొలాల్లో భూసార ప రీక్షలు చేయించుకోవాలని దాని వల్లన పోషకాల లోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవ చ్చని తెలియజేశారు.ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్లను నియమించిందని వారి ద్వారా గ్రామంలో ని రైతుల పొలాల్లో భూసార పరీక్షలు ని ర్వహించి తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా పోషక లోపాలను గుర్తించి నే ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకా న్ని తగ్గించి సేంద్రియ,జీవన ఎరువుల వై పు రైతులు ఆలోచించాలని, సహజసిద్ధ మైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గ డంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని అన్నారు.సరైన పద్ధతిలో స రైన మోతాదులో సరైన సమయంలో ఎ రువులు యాజమాన్యం పాటిస్తే చాలా వ రకు తెగుళ్లు,పురుగుల బెడద ఉండదని వివరించారు.గత నెలలో మట్టి నమూనా లను సేకరించి కొందరి రైతుల ఫలితాల కార్డులను కూడా అందజేయడం జరిగిందని,సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాలో ఎంతో లాభదాయకం గా ఉంటుందని తెలిపారు.ఇది నేరుగా పత్రాలపై పడి పత్ర రంధ్రాల ద్వారా అమోనికల్ నైట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపంలోకి మారి మొక్క అంతటికి సు మారు 80 శాతం వరకు లభ్యమవుతుం దని తెలిపారు.ఇది వాతావరణానికి హా నికరం కాదని వివరించారు.రైతులు ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవ సాయం దిశగా అడుగులు వేయాలని,ఇ ది మానవాళి మనుగడకు ఎంతో అవసర మని చెప్పారు.అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని, విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు.రైతులు సమగ్ర ఎరువుల యా జమాన్యం, పోషకాల సమతుల్యత, సూ క్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి,వ్యవసాయ విస్తర ణ అధికారులు పి.వేదిత,జి.దీపక్ రెడ్డి, బి.భాస్కర్, బి.జగదీశ్వర్,జి.ఉష,ప్రాథమి క సహకార సంఘం కొండాయిగూడెం ఛైర్మన్ ధనియాకుల హనుమంతరావు, ప్రాథమిక సహకార సంఘం కామేపల్లి ఛైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ప్రాథమిక సహకార సంఘం కామేపల్లి ఉపాధ్యక్షు లు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డై రెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,ఆత్మ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ, ప్రాథమిక సహకార సంఘాల సెక్రటరీలు గాదె నాగయ్య,కె.ముత్తయ్య,రైతులు ధని యాకుల రామారావు,సిరికొండ వెంకటేశ్వ ర్లు, జరపల దశరథ్,గుగులోత్ రామదాస్, నునావత్ సూర్య,నునావత్ వీరన్న, సామ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపాలి

### జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్

గూడూరు, మే 6, ప్రభాతవార్త

మండలంలో ప్రవహిస్తున్న పాకాల వాగు నుండి ఎత్తిపోతల ద్వారా సీతానాగారం శివారులోని భీమునిపాదం చెరువు, మర్రిమిట్ట శివారులోని చంద్రుని చెరువులను నింపే విధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ ఇరిగేషన్‌శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో వారికి సాగు, తాగు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయన తొలుత స్థానిక తహసిల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఐబి, రెవెన్యూ, అటవీ అధికారులతో కలిసి స్వయంగా లైన్‌తండా, సీతానాగారం ప్రాంతాలతో పాటు పాకాల వాగుపై అసంపూర్తి నిర్మాణంతో నిలిచిపోయి ఉన్న పొనుగోడు కట్టును, మచ్చర్ల శివారులోని గండిచెరువును హుసేన్‌నాయక్ పరిశీలించారు. భీమునిపాదం, చంద్రుని చెరువు, గండి చెరువులు నిండేందుకు ప్రస్తుతం వరదనీరు అందుతున్న తీరును ఐబి అధికారులు మ్యాప్‌ల ద్వారా ఆయనకు వివరించారు. అదే విధంగా సీతానాగారం శివారులో ఇప్పటి వరకు పట్టాలు జారీ కాకుండా ఉన్న గిరిజన, గిరిజనేతర రైతుల భూములను కూడా ఆయన పరిశీలించారు. గూడూరు తహసిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రధానంగా ఐబి, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించి పలు అంశాలపై హుసేన్‌నాయక్ సమీక్ష నిర్వహించారు. మండలంలోని చెరువులు, కుంటల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా ఐబి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షాకాలం



ప్రారంభానికల్లా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని పలు తండాల్లో ఇప్పటి వరకు తాగు నీరు వాటర్ ట్యాంకులకు ఎక్కడం లేదని గిరిజనతండాల వాసులు ఆరోపిస్తున్నారని, భగీరథ అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించి తాగునీటి సరఫరా తీరుపై పరిశీలన చేపట్టి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భగీరథ నీరు వృథా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీతానాగారం, లైన్‌తండా శివారులోని భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులు తమ పేర్లపై పట్టాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. తమకు చెందిన వ్యవసాయభూములన్నీ 2014కు ముందు రెవెన్యూ రికార్డులలో తమ పేర్లపైనే ఉండేదని, ఆ తర్వాత వాటిని పట్టా కాలం నుండి తొలిగించి కాస్తు కాలంలో చేర్చారని, దీంతో ప్రభుత్వ పరంగా అందే లబ్దిని తాము పొందలేకపోతున్నామని తెలిపారు. దీనిపై సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ కృష్ణవేణి, తహసిల్దార్ నాగభవానిలతో మాట్లాడిన హుసేన్‌నాయక్ గిరిజన రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గూడూరు శివారులోని బొమ్మాయికుంట అభివృద్ధి పనులను మంజూరు చేయించాలని దాని ఆయకట్టు రైతులు హుసేన్‌నాయక్‌కు విజ్ఞాపనపత్రం అందజేసారు. పాకాల వాగుపై అసంపూర్తిగా ఉన్న పొనుగోడు కట్టు పునరుద్ధరణకు చర్యలు చేపట్టి గూడూరు, ఏపూరు, దామరవంచ ప్రాంతాల్లోని చెరువులకు సాగునీరు అందించే విధంగా కాలువల నిర్మాణం చేపట్టాలని మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఐబి, మిషన్‌భగీరథ, అటవీశాఖ అధికారులతో పాటు మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జోగ్గూడెంలో ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డివో

### పని ప్రదేశంలో కల్పించిన సదుపాయాలు పర్యవేక్షణ
### కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పను లను ఖమ్మం డీఆర్డీఓ శ్రీరామ్ బుధవారం క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చే శారు.ఈ సందర్భంగా కూలీలకు పని ప్రదేశంలో కల్పించిన సదుపాయాలను పర్యవేక్షి ంచారు.మస్టర్ ను పర్యవేక్షి ంచారు. ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు చే శారు.వేసవికాలం దృష్ట్యా కూలీల ఆరోగ్య రక్షణ కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్, పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు,టెక్నికల్ అసిస్టెంట్ బావ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్యా, ఫుల్ సింగ్ నాయక్, భగవాన్ పాల్గొన్నారు.





# యువతి ఆత్మహత్య

గూడూరు, మే 6, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట శివారు పాల్త్యాతండాకు చెందిన పాల్త్యా అనూష (19) తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. అనూష నర్స్ ట్రైనింగ్ చేస్తున్న సమయంలో అదే ఆసుపత్రిలో పని చేస్తున్న భూక్య గణేష్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందని, వివాహం విశయం మాట్లాడినపుడు అతను అధిక కట్నం ఆశించి ఇవ్వకపోతే పెళ్లి చేసుకోనని చెప్పడంతో మనస్తాపానికి గురైన అనూష మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గణేష్‌పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.